నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 13-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 56 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

ఊడల వటం
చరిత్రలో ఓ పటం
వీరుల త్యాగం.
ఓ లంపి వ్యాధి
పశువుల చావులు
రైతు కన్నీరు.
రోగాల రొంపి
నగర మూసీ తీరం
దోమల అడ్డ.

భక్తి ముచ్చట
క్రతువు ముగిసింది
అవిజ్ఞ మస్తు.
తోపుడు బండి
స్థిరచలన శక్తి
బతుకు గాడి

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

వినుగోడు మునుగోడు అది
పెట్టుకున్న పంచాయితి !
ఇంటింటికి తిరుగుతుండ్రు
పట్టినట్టు బానామతి !
సంపదంత దోచుతుండ్రు
ధనం మత్తు పెద్దలు !
కోళ్లనన్ని చంపుతుండ్రు
శుద్ద మొద్దు గద్దలు !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

ఆ ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే : మంత్రి తలసాని

నల్లగొండ, అక్టోబర్ 12: నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఫ్లోరైడ్ భూతం నుంచి విముక్తి కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలోని నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు.

ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలని కోరితే నాటి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఫ్లోరోసిస్ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిందని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఒక వ్యక్తి స్వార్థం కోసం మాత్రమే వచ్చిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన 4 సంవత్సరాల తర్వాత నియోజకవర్గ అభివృద్ధి గుర్తు వచ్చిందా? అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను మరిచి, కాంట్రాక్టులపైనే శ్రద్ధ పెట్టారని విమర్శించారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్న దేశవ్యాప్త రైతులు : రామగుండం ఎమ్మెల్యే

రంగారెడ్డి, అక్టోబర్ 13: ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను చూసి దేశ రైతాంగం కేసీఆర్ పరిపాలన కోసం ఎదురుచూస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో రూ. 15 లక్షల డి.ఎం.ఎఫ్.టీ నిధులతో నిర్మిస్తున్న పుట్నూరు మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండుగన్న నాటి పాలకుల వ్యవహారాన్ని తప్పని నిరూపిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న రైతు సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రైతులను రాజులుగా మార్చాలనే సంకల్పంతో ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సకాలంలో ఎరువుల పంపిణీ, సాగునీరు అందించి రైతుల ముఖాల్లో అనందం నింపుతున్నారని ప్రశంసించారు.

భాషను ఎంచుకునే హక్కు ప్రజలకే ఉండాలి: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 12:భాషను ఎంచుకునే హక్కు ప్రజలకే ఉండాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ఐఐటీలు, కేంద్రప్రభుత్వ ఉద్యోగాల్లో హిందీని తప్పనిసరి చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నానని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.

'భారతదేశానికి జాతీయ భాషంటూ ఏదీలేదు. అన్ని భాషల్లాగే హిందీ కూడా ఒక అధికార భాష మాత్రమే. ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో హిందీని తప్పనిసరి చేస్తున్నారు. తద్వారా ఎన్డీఏ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నది. భాషను ఎంచుకునే హక్కు ప్రజలకే ఉండాలి. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిద్దాం' అని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : పెద్దపల్లి ఎంపీ

కరీంనగర్, అక్టోబర్ 12 (నేటినిజం ప్రతినిధి): కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేశ్ నేతకాని అన్నారు. జిల్లా కేంద్రంలోని పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో రూ.70 లక్షలతో ఎన్టీపీసీ, సీఎస్ఆర్ తో నిర్మించిన ఎనిమిది అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాలు, మోడల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, డీఈవో మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి, జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, ఎంపీపీ స్రవంతి శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ప్రప్రథమంగా ప్రతిష్టాత్మక నుమాయిష్..

కరీంనగర్, అక్టోబర్ 12 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణతో పాటు యావత్ దేశంలో పేరెన్నికగన్న నుమాయిష్ త్వరలో హైదరాబాద్ కు దీటుగా ఎదుగుతున్న కరీంనగర్ లో ప్రప్రథమంగా నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. నేడు నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా బోర్డ్ వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి ఈ అంశంపై చర్చించారు. 82 ఏళ్ల చరిత్ర కలిగిన నుమాయిష్ ఇప్పటి వరకూ హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ వెలుపల ఈ ఎగ్జిబిషన్ ను కరీంనగర్ లో నిర్వహించనుండడం విశేషం. అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెంది, తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్స్ వంటి ఇతర అభివృద్ధి పనులతో ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతున్న కరీంనగర్ లో నుమాయిష్ నిర్వహించాల్సిందిగా గతంలో మంత్రి గంగుల ఇచ్చిన ఆహ్వానం మేరకు నేడు నుమాయిష్ సభ్యులు మంత్రిని, ప్రణాళిక బోర్డ్ వైస్ ఛైర్మన్ని కలిశారు. జనవరి 1 నుండి ఫిబ్రవరి 15 వరకూ హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 82వ నుమాయిష్ ను నిర్వహిస్తున్నారు. తదనంతరం ప్రభుత్వ సహకారంతో కరీంనగర్ లో నిర్వహించడానికి ప్రతిపాధనలపై చర్చించారు. దీంతో కరీంనగర్ ప్రజలకు అత్యద్భుత ఎగ్జిబిషన్ అనుభవం సాకారం కానుంది. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ అశ్విన్ మార్గం, ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ డా. ప్రభాశంకర్, సెక్రటరీ సాయినాథ్ దయాకర్, సభ్యులు వీ.జయరాజ్ పాల్గొన్నారు.

పథకాల అమలులో 'తెలంగాణ' దేశానికే ఆదర్శం : మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్, అక్టోబర్ 12:సంస్థాన్ నారాయణపురం : ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురంలో ఉప ఎన్నికల ప్రచారం, మండల కేంద్రంలోని పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు, పోలింగ్ బూతుల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

గురువారం టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జన సమీకరణ ఏర్పాట్లపై చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే కాకుండా వాటి పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని శ్రేణులకు సూచించారు.

టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఎప్పుడో ఖరారు అయిందని, మెజార్టీ కోసమే ప్రచారం చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, గాదరి కిషోర్, సంస్థాన్ నారాయణపూర్ జడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశ్, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, సర్పంచ్ చిక్లమెట్ల శ్రీహరి, ఫాక్స్ చైర్మన్ జంగారెడ్డి, టీఆర్ఎస్ నేతలు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షం, రాము, శంకర్, పల్లె గోవర్ధన్ రెడ్డి, కరీంనగర్ కు చెందిన టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అస్సాంలో వరద బీభత్సం.. ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్న బ్రహ్మపుత్ర నది

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: అస్సాంలో వరద బీభత్సం.. ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్న బ్రహ్మపుత్ర నది గువాహటి: అస్సాంలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత రెండు రోజులుగా అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.

వర్షాల కారణంగా వాగులు, వంకలు పొర్లి పొంగుతున్నాయి. ధేమాజీ, దిబ్రూఘర్, లఖింపూర్ జిల్లాలోని 46 గ్రామాలను వదరలు ముంచెత్తాయి.

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో బ్రహ్మపుత్ర నది ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తోంది. వరదల కారణంగా ఇళ్లలోకి నీళ్లు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల రోడ్లు, భవనాలు దెబ్బతిన్నాయి. పొలాల్లోకి వరద నీరు చేరడంతో వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అక్కడి అధికారులు తెలిపారు.

పౌర సమాచార అధికారులకు, సహాయ పౌర సమాచార అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం

మెదక్, అక్టోబర్ 13: నేటినిజం (ప్రతినిధి):సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లాలోని అన్ని కార్యాలయాల పౌర సమాచార అధికారులకు, సహాయ పౌర సమాచార అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హరీష్, అప్పిలేట్ అధికారి అయిన అదనపు కలెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి 72 మంది సమాచార అధికారులు హాజరయ్యారు. వీరికి సమాచార హక్కు చట్టం పై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి వచ్చిన ప్రొఫెసర్ సయ్యద్ యూసుఫ్ అలీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ధరలు పెంచుతున్న బీజేపీని పాతరేయండి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

నల్లగొండ , అక్టోబర్ 12 కేంద్రం ఇష్టానుసారంగా నిత్యావసరాల ధరలు పెంచి పేదోడిపై గుదిబండ మోపుతోందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను ఇష్టానుసారంగా పెంచుతున్న బీజేపీ ప్రభుత్వానికి మునుగోడు ఓటర్లు బుద్ధి చెప్పాలన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్లసింగారం గ్రామంలో ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. అణగారిన వర్గాలకు సైతం అన్ని రకాలుగా అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. బీ(టీ)ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అన్ని విద్యా సంస్థల్లో బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి

హైదరాబాద్, అక్టోబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థులతో పాటు టీచర్లు, సిబ్బందికి బయో మెట్రిక్ హాజరును తప్పనిసరి చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. అయితే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసేందుకు, వారి హాజరు శాతాన్ని తెలుసుకునేందుకు బయోమెట్రిక్ హాజరు ఉపయోగపడుతుందన్నారు. ఇక టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఆయా విద్యా సంస్థల్లో ఎంత సమయం పని చేస్తున్నారు. వారి సెలవులు, ఇతరత్రా విషయాలకు కూడా బయో మెట్రిక్ హాజరు ఉపయోగపడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆడపిల్లలే సమాజానికి వెలుగు దివ్వెలు

(నేదునూరి కనకయ్య,9440245771)

(అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా)

సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు అనేక రకాల హింస అత్యాచారాలు వివక్ష హక్కుల రక్షణ భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో అక్టోబర్ 11 తేదీ అంతర్జాతీయ బాలికల దినోత్సవంజరుపాలని డిసెంబర్ 19 న 2011 లో ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది . ఈ సంవత్సరం నినాదం " మనహక్కులు ' మన భవిష్యత్తు ఇదే సమయం" బాలికలు తమ భవిష్యత్ నిర్మించుకోవాలి .బాలికల దినోత్సవ సందర్భంగా బాలికల సాధికారత సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు ఆరోగ్యం విద్య భద్రత సామాజిక ఎదుగుదల బాలికలకు సమాన హక్కులు సమాన అవకాశాలు స్వేచ్ఛ బాలికను గౌరవించడం అన్ని రంగాలలో బాలురతో సమానంగా అవకాశాలు ఇవ్వడం బాలికల పట్ల వివక్షతను తొలగించడం సాంఘిక ఆర్థిక సమానత్వ కల్పన జెండర్ సమానత్వం సామాజిక భద్రత మొదలగు అంశాల మీద అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపపట్టడం జరుగుతుంది

ఆడపిల్ల అంటే 'ఆడపిల్లనే' అనే సంస్కృతిసమాజంలో నెలకొనడం బాలికల పాలిట శాపంగా పరిణమించింది తల్లి గర్భములో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే భ్రూణ హత్యలకు పాలుపడటం సర్వసాధారణ అయ్యింది కుటుంబం నుండే ఆడపిల్ల నిర్లక్ష్యం పెంపకంలో వివక్షత చోటు చేసుకోవడం విచారకరం కుటుంబం నుండి మొదలైన వివక్షత నిర్లక్ష్యం చిన్న చూపు బాలికల అభివృద్ధికి వారి సాంస్కృతిక సాంఘిక ఆర్థిక రాజకీయ వికాసానికి గొడ్డలి పెట్టు గా పరిణమించింది. సమాజంలో పేదరికం నిరుద్యోగం ఆర్థిక అసమానతలు లింగ వివక్షత సమస్యల విషవలయంలో చిక్కుకు పోవడం "ఆడపిల్ల" అభివృద్ధికి ఆటంకంగా నిలచింది. ఆడపిల్లలను కించపరచడం సామాజిక రుగ్మతఅయ్యింది .విద్య వైద్యం ఆహారం చట్టబద్ధమైన హక్కు ఆరోగ్య సంరక్షణ సామాజిక భద్రత బాల్యవివాహాలు నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ప్రవేశపెట్టిన అనేక చట్టాలు పథకాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు . సమస్యలే ఆడపిల్లల ఆస్తులు గా అవమానాలు నిర్లక్ష్యం అనారోగ్యం వేతన వివక్ష హింస వారికి ఆభరణాలుగా పరిణమించాయి .కేంద్ర ప్రభుత్వం 2015లో చేపట్టిన భేటీ బచావో బేటి పడావో అనే పథకం ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘిక ఆర్థిక వికాసం కోసం ప్రవేశ పెట్టిన పథకం రాష్ట్ర ప్రభుత్వ అమలులో నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు కేంద్ర మహిళా శిశు సంక్షేమ

బాలికల సంరక్షణ కొరకు ఆడపిల్లలకు షరతులతో కూడిన "ధనలక్ష్మి పథకం "కిశోరి శక్తి" "సుకన్య స్వమృద్ధి యోజన" పౌష్టిక ఆహార పథకం' మొదలగు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది 1989వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించింది పిల్లల పౌర రాజకీయ ఆర్థిక సాంఘిక సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు పూనుకున్నది జనాభాలో నేటికీ 20 కోట్ల మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు .వీరిని అక్షరాస్యులను చేసినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది .రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. ఇలాగే కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది 2011లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారు .ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు ప్రతి వెయ్యి మంది బాలురకు 914 మంది మాత్రమే ఉన్నారు. దేశంలో 26.5 శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగుతున్నాయి .40 శాతం బలవంతపు బాల్య వివాహాలు పశ్చిమబెంగాల్లో చోటుచేసుకోవడం . గమనార్హం ఆడపిల్ల "ఆడపిల్లను" మైనస్ గా భావించి మగ శిశువును ప్లస్ గా పరిగణించే మానసిక స్థితి సమాజంలో నెలకొనడం వల్ల పుట్టుకముందే తల్లి గర్భములో ఉన్న ఆడపిల్లలు భ్రూణహత్యాలకు బలై వివక్షతకు గురి అవుతున్నారు ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాలు 40 శాతం పైగా మనదేశంలోనే జరుగుతున్నాయని యూనెస్ఫ్ గణాంకాలు వెల్లడించడం గమనార్హం .బాలికలకు ఉన్నతవిద్య మరో సమస్యగా మారింది .నేటికీ నలభై శాతం పైగా బాలికలు పదవ తరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు బడి మానుకొని గ్రామాలలో వ్యవసాయ అసంఘటిత రంగాలలో బాలకార్మికులుగా మారి శ్రామిక దోపిడీ కి 'లైంగికవివక్షతకు భిక్షాటనకు' గురవుతూ తమ అమూల్యమైన బాల్య దశను పేదరికం 'ఆకలి చావులు 'అల్ప పౌష్టికాహారంతో కొట్టుమిట్టాడుతూ అనారోగ్యం దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. పేదరికం సామాజిక వివక్ష వారి పాలిట జటిల సమస్యగా మారడం గమనార్హం బాలికల భద్రత విద్య లింగ నిష్పత్తి ఆరోగ్యం వంటి అంశాలకు ప్రభుత్వాలు నిరంతరంగా ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలకు సమానావకాశాలు సమాన హక్కులు స్వేచ్ఛ కలిపించాలి.

బాలికల్లో ఆత్మగౌరవం వారి హక్కుల రక్షణ కు ప్రభుత్వం కృషి చెయ్యాలి .సమాజములోబాలికల పట్ల గౌరవము పెరగాలి. బాలికలను అన్నిరంగాల్లో ప్రోత్సహించడం. బాలికల అభివృద్ధియే లక్ష్యంగా జాతీయ విద్యా విధానంలో పలు పథకాలు ప్రవేశపెట్టాలి . బాలికలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం ద్వారా సమాన విద్యావకాశాలను సామాజిక సమానత్వ సాధనకు "ప్రతేక నిధిని" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమైనచర్య రాజ్యాంగపరంగా బాలికలకు కల్పించిన హక్కులు అవకాశాల .కల్పన ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా గుర్తించాలి ఆడపిల్లను మగపిల్లలతో పోటీ పడేట్లు అన్ని రంగాలలో ప్రోత్సాహించాలి . బాలురతో పాటు సమాన అవకాశాలను మెరుగుపరచాలి. ఆడపిల్లల అభివృద్ధి దేశాభివృద్ధి గా భావించాలి . దేశ ప్రగతి పురోగతిలో ఆడపిల్లలు మానవవనరులుగా ఎదగడానికి పౌర సమాజము' ప్రభుత్వం కృషి చెయ్యాలి .ఉచిత విద్య.వైద్యం బడుగు బలహీనవర్గాల్లో బాలిక లకు విస్తరించాలి .సమాజ ములో మహిళా ల పట్ల " గౌరవం హోదా' పెంచాలి బాల్య వివాహాలుమహిళల అక్రమ(విమెన్ ట్రాఫికింగ్) రవాణా' అత్యాచారాలు మొదలగు సమస్యల నుండి ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి పౌరుడు క్రియాశీలక పాత్ర పోషించాలి. పౌరసమాజం యువజన సంస్థలు మహిళా స్వచ్ఛంద సంస్థలు ఆడపిల్లల సమగ్ర అభివృద్ధికి పాటు పడాలి. మహిళాసంఘాలు మహిళా హక్కుల రక్షణకు భద్రతకు ఉద్యమించాలి . చేపట్టాలి బాలికలకు డిజిటల్ ఆధునాతన సాంకేతిక ఉన్నత విద్య ఉపాధి దోహక విద్యను ఉచితంగా అందుబాటులో తేవాలి. బాలికల్లో ఆత్మవిశ్వాసం వృత్తి నైపుణ్యము సామాజిక ఆర్థిక ఆరోగ్య అంశాలమీద చైతన్యం కలిగించాలి. సామాజిక సాంస్కృతిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల మీద అవగాహన కలిగించాలి. ఆడపిల్ల కుటుంభానికి సమాజానికి వెలుగునిచ్చే దివ్వెలుగా భావించాలి . ముఖ్యంగా సమాజములో పురుషుల దృక్పథంలో మార్పు రావాలి. ఉన్నత విద్యను అందించాలి. విద్యా బివృది ద్వారానే అన్ని రకాల అత్యాచారాలను దుర్మార్గాలను దూరం చెయ్యాలి. మహిళల సామాజిక ఆర్థిక స్థాయి పెంచే పథకాల అమలుతో ప్రభుత్వం మహిళా సాధికారిత సాధనకు ఉద్యమించాలి. శాస్త్ర సాంకేతిక పారిశ్రామిక వ్యవసాయ వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో కీలక పాత్ర పోషించేల స్త్రీలకు మరిన్ని

అవకాశాలు కల్పించాలి. ఆర్థిక స్వేచ్ఛ ఉపాధి కల్పనకోసం బాలికల్లో "పారిశ్రామిక ఆర్థిక ఉద్యమిత్వా నైపుణ్యాలను సామర్థ్యాలను" మెరుగుపరచాలి.

కుటుంబాలలో నైతిక విలువలు మానవీయ విలువలు ఆధ్యాత్మిక విలువలు బంధాలు అనుబంధాలు ఆత్మీయతలు పురిడివిల్లాలి.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుజ్జీవనంతో ఆడపిల్లలకుఆలంబన కావాలి.

మహిళల పై పెరుగు తున్న నేరాలు

ఎ సి ఆర్ బి నివేదిక ప్రకారం దేశములో 18 యేళ్ల పేబడిన మహిళలపై అత్యాచారాల కేసులు28.644 మైనర్ పే 36'069 2019 సంవత్సరం లో జరినట్లు తేలింది.పిల్లలపై 14'8185 సంఘటనలు జరిగాయి.బాలికలపే

2074 ఫోక్స్ కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే అత్యాచారాల కేసులు 2019 సంవత్సరం లో కంటే 2020 లో ఎక్కువ జరిగినాయి. మహిళలకు రక్షణ లేని స్థితి నెలకొన్నది. దేశవ్యాప్తంగా ప్రతి రోజు 77 అత్యాచారాలు 80 హత్యలు మానభంగాలు జరుగుతున్నాయని

సర్వేలో తేలింది. మహిళకు హక్కుల నిరాకరణ లైంగిక వేదింపులు గృహహింస వరకట్నం వేదింపులు అప్రతిహతంగా కొనసాగటం శోచనీయం.

దేశం లో 26.5 శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగుతున్నాయి .40







సాహితీ కిరణాలు

E-mail : netinijam93@gmail.com

website: www.netinijam.com

2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 13-10-2022

నానీలు

పగతో
పెరిగేది అశాంతే
ప్రేమించి చూడు
మహా ప్రశాంతి.

తరువూ తల్లీ
లోక గురువులు
గాయాలు
త్యాగాలుగా మారి తనువులు

బాల్యం
నిన్నటి సుగంధం
యౌవనం
పెనవేసుకుంటున్న బంధం.

ఎన్నికలప్పుడే
సెక్యులర్ స్వరం
ఓట్లు పడ్డాయా!
నేతలకది వరం

-డా॥ శిరీష
సెల్:98660 50220

గుంటూరోడు

ఇరుగుపొరుగు వారికి
వైరిగా మారకు
నిర్విరామ పోరుకు
నారిని సారించకు.

నిలదీయటానికి
నీళ్లు నమలకు
నీ క్రిందికి
నీళ్లు రానీయకు

చేతులతో
మొక్కుతారు
చేతలతో
తొక్కుతారు.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం వంశీ రామరాజు

పద్మ అవార్డుకు అర్హులు

డా॥ వంశీ రామరాజుకు "ఘంటసాల సేవా శిరోమణి పురస్కారం" ప్రదానం చేస్తున్న ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు తదితరులు.

50 సంవత్సరాలు ఒక సాంస్కృతిక సంస్థను నిరాటకంగా నడపడమే కాక వికలాంగుల ఆశ్రమం స్థాపించి వందల మంది అనాథ పిల్లలకు ఆశ్రయం ఇచ్చి వారికి విద్యనేర్పి ఉపాధి కల్పించిన వంశీ ఇంటర్నేషనల్ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు పద్మఅవార్డుకు అర్హులని ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు అన్నారు. నిస్వార్థసేవకు నిలువెత్తు నిదర్శనం వంశీ రామరాజు అని అభినందించారు. వంశీ ఇంటర్నేషనల్ అభినందనలతో నుజారమణ కల్చరల్ అకాడమీ 5వ వార్షికోత్సవం, సద్గురు ఘంటసాల జయంతి సందర్భంగా కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశీరామరాజుకు 'ఘంటసాల సేవా శిరోమణి పురస్కారం' ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. 366 రోజుల ఘంటసాల స్వరరాగ మహా యాగం నిర్వహించడంతో పాటు ఎంతో మంది గాయనీ గాయకులకు, కళాకారులకు పురస్కారాలను అందించి చరిత్ర సృష్టించిన వ్యక్తి వంశీ రామరాజు అని వక్తలు కీర్తించారు. ముఖ్య అతిథిగా హాజరైన రేలంగి నరసింహారావు ఈ పురస్కారాన్ని వంశీ రామరాజుకు అందించి గౌరవించారు. ప్రత్యేక అతిథులుగా మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధినేత ఎం.వి.రావు, నిర్వాహక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.రమణారావు, సుజారమణ, వంశీ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా **'హిమగిరి సొగసులు- మురిపించును మనసులు'** పేరుతో సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, ఎన్.మురళీధర్, అర్చన వెంకటేశ్వరరావు, భైరి శ్రీనివాస్, నాగరాజారావు, జి. శ్రీనివాస్, శివరామకృష్ణ, కె.వి.రావు, రవిశంకర్ రాగూర్, సి.హెచ్.మూర్తి, గంటి రామకృష్ణ, వి. లింబాద్రి, పాండురంగప్రసాద్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస రావు, శ్యామల, రాజ్యలక్ష్మి, సత్యదీప్తి, లక్ష్మీభారతి, సాయిపావని, వాణిమాల, గంటి శైలజ అరుణ, సావిత్రి ప్రభాకర్, సుజన తదితరులు అద్భుతంగా గానం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం సంగీత శాఖలో వంశీ-ఘంటసాల స్వర్ణపతకం రెండున్నర లక్షలతో ఉత్తమ సంగీత విద్యార్థికి ప్రతియేట బహూకరించే విధంగా ఏర్పాటు చేయడం, ఘంటసాలకు గుడికట్టి నిత్య ఆరాధన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. వంశీ రామరాజు మాట్లాడుతు ఘంటసాల స్వరరాగ మహాయాగం గిన్నీస్ బుక్‌లో నమోదు కావాల్సిన అపురూప కార్యక్రమం అని, వారే తెలుసుకుని రావాలన్నారు.

డా॥ సుద్దాల అశోక్ తేజకు డా॥ సినారె సాహితీ పురస్కారం

శుక్రవారం రవీంద్రభారతిలో యువకళావాహిని ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహిత డా॥ సి. నారాయణరెడ్డి సాహితీ పురస్కారంను సుప్రసిద్ధ సినీ గేయ రచయిత జాతీయ అవార్డు గ్రహిత డా॥ సుద్దాల అశోక్‌తేజ దంపతులకు ప్రదానం చేస్తున్న డా॥ కె.ఐ. వరప్రసాద రెడ్డి, సారిపల్లి కొండలరావు, డా॥జె. చెన్నయ్య, ఎస్వీ రామారావు, కామరాజు గడ్డ వాసవదత్త రమణ.

'మాణిక్య వీణ'ను మీటిన సాహితీ వైణికుడు విద్వాన్ విశ్వం

కోటి గొంతుల కిన్నెర మీటు కొనుచు
కోటి గుండెల కంజరి కొట్టు కొనుచు
అని పాడినా...
ఇంత మంచి పెన్నతల్లి
ఎందుకిలా మారెనో
ఇంత మంది కన్నతల్లి
ఎందుకెండి పోయనో... అన్నా, అది వాస్తవిక సీమ కరాళ కోరల కరువు రక్కసి చిత్రాన్ని పాఠకుల గుండెలవిసి పడేలా చేస్తాయి. ఇది ఎవరి యధార్థ భావాక్షరీకరణమో తెలుసునా ,.. ప్రముఖ సాహిత్య వేత్త, ఉత్తమ పాత్రికేయులు, కవి, విమర్శకులు, అనువాదకులు **''విద్వాన్ విశ్వం'** గా ప్రసిద్ధులైన మీసరగండ విశ్వరూపాచారిది. వీరు (21 అక్టోబర్ 1915--19 అక్టోబర్ 1987) మీసరగండ మునిరామా చార్యులు , లక్ష్మమ్మ దంపతులకు అనంతపురం జిల్లాలోని తరిమెల గ్రామంలో జన్మించారు. బాల్యంలో స్వగ్రామంలోనే శంకరశాస్త్రి దగ్గర సంస్కృతం నేర్చుకున్నాడు.తరువాత కర్నూలు, ప్రొద్దుటూరు లలో సంస్కృత కావ్య నాటకాలంకారాలను, తర్కశాస్త్రాన్ని అభ్యసించి, మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగు,సంస్కృతం లో విద్వాన్ పట్టా పుచ్చుకున్నాడు. అనారోగ్య కారణానాల చేత బెనారస్‌లో విద్య అసంపూర్ణంగా ముగియడం వల్ల ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డి సహచర్యంలో రాజకీయ కలాపాలను సాగించారు. అతివాద వామపక్ష భావాల వల్ల బ్రిటీష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురియై బళ్ళారి, తిరుచునాపల్లి జైల్లలో శిక్ష అనుభవించారు విశ్వం. అక్కడే మహామహులైన అనేక మందితో పరిచయం ఏర్పడింది. వారిలో రాజాజీ, ప్రకాశం పంతులు కూడా వున్నారు. అందులోనే వున్న బెజవాడ గోపాల్ రెడ్డి ద్వారా బెంగాలీ భాషను నేర్చుకొని భవిష్యకాలంలో ఎన్నో అనువాదాలు చేశారు. ఇక పత్రికారంగ ప్రవేశం ఎలా జరిగిందో చూద్దాం. **'మీజాన్'** లో 1945లో అడవి బాపిరాజు పిలుపు మేరకు వచ్చి అసిస్టెంట్ ఎడిటర్‌గా కొన్నాళ్ళు పని చేశాడు. తరువాత అనేక దిన, వార, మాస పత్రికలలో సబ్ ఎడిటర్ గానూ ఎడిటర్ గాను కొనసాగింపు జరిగింది.

1967 లో **ఆంధ్ర సచిత్ర వార పత్రికలో** ఎడిటర్ గా చేసి పదవీవిరమణ చేశారు. విరికన్నె, ఆత్మసాక్షి, పెన్నేటి పాట, ఒకనాడు, నా హృదయము వంటి అనేక కావ్యాలు, ప్రేమించెను అనే నవలలే కాకుండా ధర్మదుర్గం, నాగానందం, యుద్ధం మాకొద్దు అనే రేడియో నాటకాలు అనేకం రచించారు. మనిషి జీవితంలో కవిత్వం కళతో పెనవేసుకున్నాయని,మనిషి నిరంతర జ్ఞానాన్వేషి యని మానవీయ స్వరాలను **' మాణిక్య వీణ'** లో మీటిన సాహితీ వైణికుడు విద్వాన్ విశ్వం. ఈ శీర్కికలో అనేక వ్యాసాలు, కవితలు అత్యున్నత విలువల తో కూడినవి ఎన్నో రాశారు.ఆయన ఇలా అంటారు..: ఈ తరం కేవలం సాంకేతిక రంగములోని ప్రగతి మాత్రమే అభివృద్ధి అనుకుంటారు. ఆదికాలం నాటి మానవునికి అన్ని రోజులూ ఆనందకరమైనవి.గుహ లలో వుండి రాతిపై చిత్రాన్ని చెక్కిన రోజు, చక్రం ఆవిష్కరించిన నాడు, నిప్పును కనుగొన్ననాడు, నాట్యం చేసిన నాడు , రాతితో ఇంటిని నిర్మించిన నాడు, ధాన్యం పండించిన నాడు ,కళలను కనుగొన్ననాడు ఆ అన్ని రోజులూ పండుగ లే' అంటారు. రాయలసీమ వొరుపులకు పుట్టినిల్లు. నీటికి ఆధారమైన వంకలు, ఏరులు, వాగులు, చిన్న నదులు ఇసుక మేటలుగా మిగిలినవి. ఈ సందర్భంగా నే విద్వాన్ విశ్వం **'పెన్నేటి పాట'** పుట్టింది. ఈ పాటను గురించి వివరించే కన్నా ఈ కావ్యానికి పీఠిక రాసిన సుప్రసిద్ధ కవి, విమర్శకులు రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ వారు స్పష్టంచేశారు .వివరణాత్మకంగా ఇలా రాశారు...' నా మిత్రులు విద్వాన్ విశ్వం తీవ్ర నిర్వేదమే ఈ 'పెన్నేటి పాట'గా పరిణమించినది. వాల్మీకి తనకు గలిగిన శోకము శ్లోకమయిందని చెప్పుకొన్నాడు.కానీ వాల్మీకి మనుష్యత్వపరభాగమైన మహర్షిత్వం సు సాధించుకున్న మహా తపస్వి.కనుక అతని శ్లోకములలో మూలమైన శోకము ఎక్కువగా ప్రతిఫలించలేదు. విశ్వం గారిది మానవ హృదయము ఊహ కన్నా, భావము కన్నా అనుభవమే మూలాధారముగా వెడలిన పరవశ రచన వీరి ఈ పాట. నిర్వేదము తీవ్రమైనప్పుడు అన్ని నియమాలను చల్లాచదరు చేయు వేసట గా పని చేయును.అది ఈ పాటలో కవిగారిని ఎన్నో ఆటలాడించినది.ఈ దేశమందలి ప్రాచీన వైభవము ఒక దృశ్యముగా కనులకు దట్టి ఈ కావ్యతాండవము నకు నాందిగా ఒక నీసము, ఒక గీతము మెరుపుతీగవలె మిరమిట్లు గొల్పుచూ కవిగారి కలమున మెరిసి పోయినది.' అని కవి విశ్వం గారి సాహిత్య విద్వత్తును కొనియాడారు రాళ్ళపల్లి వారు. అనువాద రంగములో ప్రవేశించిన విశ్వం అనేక సుప్రసిద్ధమైన కావ్యాలను సంస్కృతం నుఁడి ఆంధ్రీకరించారు. అందులో బాణుడి కాదంబరి, భారవి కిరాతార్జునీయం, కాళిదాసు మేఘసందేశం, రఘువంశం, కుమారసంభవం, కల్యాణుడి రాజతరింగిణి హార్డీ నవల 'భూమి' కాక ఏన్నో అనువాదములు చేసినారు.

ఆ కాలంలో బాలాంత్రపు రజనీకాంతరావు 'విశ్వ వీణ' గోరాశాస్త్రి ' **వినాయకునివీణ'** లతో పాటు **'మాణిక్య వీణ'** విశ్వఖ్యాతి నార్జించిందనడం అతిశయోక్తి కాదు. దాశరథి కి తెలంగాణ అంటే ఎంత ప్రాణమో, విద్వాన్ విశ్వం కు రాయలసీమ అంటే అంత మక్కువ. ప్రముఖులు వల్లంపాటి వెంకట సుబ్బయ్య వ్యాఖ్యానించినట్లు రాయలసీమ గత వైభవానికి గర్విస్తూ దాన్నే కీర్తిస్తూ అంతటితో ఆగిపోక ఆ కీర్తిపట్ల పలవరింత గాని, వెర్రి వ్యామోహం గానీ లేవు అని అంటారు. సంస్కృతం, ప్రాకృతం , ఆంగ్లం లో పట్టు సాధించినా, బోధనావృత్తి చేపట్టక రాజకీయాలలో ప్రవేశించినా పత్రికారంగంలో స్థిరపడి అహర్నిశలు ఉత్తమ విలువలుగల జర్నలిజం, సాహిత్యం కోసం కృషిచేసిన ఉత్తమోత్తమ పాత్రికేయులు విద్వాన్ విశ్వం చిరస్మరనీయులు. పత్రికారంగంలో ప్రమాణాలకు పునరంకితం కావడమే వారికి మనమిచ్చే నివాళి.

(విద్వాన్ విశ్వం గారి జయంతి సందర్భంగా)

-మాయకుంట్ల నారాయణరెడ్డి
9989686603

'గీతా మకరందం, విజ్ఞాన దీపిక' పుస్తకాల ఆవిష్కరణ

"గీతా మకరందము" ఆవిష్కరణలో తంగిరాల నరేష్, రాధశ్రీ, దైవజ్ఞశర్మ, ఆవిష్కర్త డా॥ వకుళాభరణం కృష్ణమోహన్, కోట శ్రీరామమూర్తి,డా॥ మామిడి హరికృష్ణ, డా॥ ఎం.కె.రాము, కావూరి శ్రీనివాస్, యం. లక్ష్మి.

పుస్తకాలు మానసిక వికాసానికి దోహదపడు తాయని రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శనివారం రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్‌లో ఉజ్వల సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో రచయిత శ్రీరామమూర్తి రచించిన గీతా మకరందం, విజ్ఞాన దీపిక పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది.

ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణమోహన్ రావు, 'గీతా మకరందము' పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను అభినందించారు. గీతామకరందంలో శ్లోకాలను ఎంతో అద్భుతంగా వివరించారని ఆయన అన్నారు.

'విజ్ఞాన దీపిక' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా॥ఎం.కే.రాము

'విజ్ఞాన దీపిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన డా॥ఎం. కే. రాము మాట్లాడుతూ కోట శ్రీరామమూర్తి తన రచనల ద్వారా ఆధ్యాత్మికతను వెలువరించడం, ఈ ఐదు పుస్తకాలు ఆధ్యాత్మిక పరంగా వున్నవేనని సభకు అధ్యక్షత వహించిన బైస దేవదాసు వివరించారు. సమాజానికి మేలు కలుగజేసే పద్య రచనలు చేస్తున్న కోట శ్రీరామమూర్తిని అభినందించారు.

ఆధ్యాత్మికవేత్త, రచయిత కావూరి శ్రీనివాస్ పుస్తక సమీక్ష అందరినీ ఆకట్టుకుంది. రోజూ పద్యం రాయనిదే నిద్రపోని ప్రముఖ రచయిత, కవి రాధశ్రీ మాట్లాడుతు.. పద్యం శాశ్వతమని, పూర్వకాలంలో వేమన లాంటి గొప్ప గొప్ప కవులు రాసిన పద్యాలు ఈ రోజూ అందరు పాడి, విని ఆనందిస్తున్న విషయం అక్షరాల నిజమని, పద్య రచన చేస్తూ.. ఇప్పటి వరకు ఐదు పుస్తకాలను వెలువరించిన కోట శ్రీరామమూర్తిని అభినందించారు.

ఈ సభలో ఉస్మానియా ఆసుపత్రి రిటైర్డ్ ప్రొఫెసర్ డా॥ కోట శ్రీధర్‌రావు, ఆధ్యాతికవేత్త తంగిరాల నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రచయిత కోట శ్రీరామమూర్తి తన స్పందనలో పద్యకవిగా గుర్తింపు రావడంతో పెంపొందిస్తున్నారని అన్నారు. పద్యం చాలా గొప్పదని, చాలా మంది కవులు పద్య రచనలు చేయడం ఆనందదాయకమని ప్రారంభోపన్యాసం చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా॥ మామిడి హరికృష్ణ కోట శ్రీరామమూర్తిని అభినందించారు. నెల్లూరు జిల్లా వాసులైన కోట శ్రీరామమూర్తి ఇటీవల 'నీతి సుధాలహరి', 'శ్రీరామ శతకము', 'శ్రీ కృష్ణ శతకము' వెలువరించి ఈ రోజు 'గీతా మకరందము', 'విజ్ఞాన దీపిక' రెండు పుస్తకాలను పాటు నా ఆధ్యాత్మిక రచనలు పాఠకులు ఆదరిస్తుంటే తనకు ఎంతో ఆనందంగా వుందని, తనను ప్రోత్సహిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

నృత్య గురువు కె. రాధిక, నృత్య కళాకారిణిలతో అతిథులు.

రచయిత కోట శ్రీ రామమూర్తిని సత్కరిస్తున్న అతిథులు

మొదట కురుగంటి కళాక్షేత్రం అధ్యక్షురాలు కె. రాధిక నిర్వహణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అపూర్వ, అభిషిత్, సాపితీ, ఆధ్య, తనూషల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు యం. లక్ష్మీ వందన సమర్పణ చేశారు.

పొట్లకాయ పొగరు

(కథ)

ఓ ఇంటి పెరట్లో పొట్లకాయ పాదు, దొండకాయ పాదు ఇంకా రకరకాల కూరగాయల మొక్కలు ఉన్నాయి. ఆ ఇంటి యజమాని చక్కగా అన్నిరకాల కూరగాయల మొక్కల్ని ప్రేమగా పెంచుకుంటున్నాడు. పక్కపక్కనున్న పందిళ్లపై పాకి ఉన్న పొట్లకాయ, దొండకాయ తీగలు రోజు మాట్లాడుకుంటూ ఉంటాయి. పైకి మామూలుగా మాట్లాడుతున్నప్పటికి పొట్లకాయకు తాను బాగా పొడుగ్గా ఉంటానని అహంకారం ఉంది. పొడుగ్గా ఉంటే అందంగా ఉంటారని అనుకుంటుంది ఇలా మొదలైన దాని అహంకారం పెరిగి పెరిగి పొగరుగా రూపుదిద్దుకున్నది.

పొట్లకాయకు తాను పొడుగ్గా అందంగా ఉంటాననే కాకుండా, దొండకాయ పొట్టిగా, అందవికారంగా ఉంటుందని అనిపించసాగింది. అలా ఆలోచన వచ్చిందే తడవుగా తాను దొండకాయకన్నా గొప్పదాన్ని అనుకోవడంతో పాటు దొండకాయను అవహేళన చేయడం మొదలు పెట్టింది. ఏ మాత్రం సమయం దొరికినా, ఏ చిన్నపాటి అవకాశం లభించిన దొండకాయను వదలడం లేదు. పొట్లకాయ మాటలకు దొండకాయ చాలా బాధపడుతోంది. కానీ ఏం చేయలేకపోతున్నది. దూరంగా పారిపోదామా అంటే జంతువులకు ఉన్నట్లు తమకు కాళ్ళు చేతులు లేవాయే. ఎక్కడ ఉన్నవాళ్లం అక్కడే ఉండాలి. తమ తల్లిదండ్రులు 'ఇరుగుపొరుగుతో మంచితనంగా ప్రేమగా ఉండాలి' అని చెప్పారు. అందుకే పొట్లకాయతో ఎంత ప్రేమగా ఉన్న అది ఊరుకోవడం లేదు. దాని పొడుగును చూసుకొని విర్రవీగుతోంది. దొండకాయ తననింతపొట్టిగా పుట్టించినందుకు దేవుణ్ణి తిట్టుకొంది. 'నేనెందుకింత అందవిహీనంగా ఉన్నాను' నేను చేసిన పాపమేమిటి? అనుకుంటూ రోజు తనలో తాను కుమిలిపోసాగింది.

ఈ వ్యవహారన్నంతా ఆ పక్కనే ఉన్న కాకరపాదు గమనించింది. విషయం కొద్దిగా అర్థమైన పూర్తిగా తెలుసుకుందామని దొండకాయను పలకరించింది. అడిగిందే తడవుగా తన మనసులోని బాధనంతా చెప్పేసుకుంది దొండకాయ. 'నేను పొట్టిగా ఉండటం నా తప్పా? పొట్లకాయ ఎలా కూరగాయగా మానవులకు పనిచేస్తుందో నేను కూడా అలాగే కూరగాయగా పనికొస్తున్నాను కదా!' అంటూ బోరుబోరున ఎడ్చింది. కాకరకాయ దొండకాయను ఊరడిస్తూ ఇలా చెప్పింది. 'దేవుని దృష్టిలో గొప్ప, తక్కువ తేడా లేదు. అందరూ సమానమే. ఒక్కొక్కదానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది! కాబట్టి మొదట నువ్వు ఏడవడం మానేసి ప్రశాంతంగా ఆలోచించు! అన్నీ నీకే అర్థమవుతాయి!' అన్నది.

దొండకాయ కొద్దిగా ఏడుపు ఆపి కళ్ళ నీళ్ళు తుడుచుకొని సరిగా కూర్చుంది. అప్పుడు కాకరకాయ మరలా ఇలా చెప్పింది. "చూడు! నన్ను కూడా అందరూ చేదు చేదని అసహ్యించుకుంటారు. పిల్లలైతే నన్నసలు ముట్టుకొనే ముట్టుకోరు. ఇంకా నా చర్మం మూడుతలు పడి ఉంటుందని ముసలమ్మని అంటూ ఎగతాళి చేస్తారు. అయినా నేను ఇవేవి పట్టించుకోను. నన్ను ఇంతగా అసహ్యించుకున్నా షుగర్ వ్యాది ఉన్నోళ్ళు నన్ను ఎంతో ప్రేమగా తింటారు. నాలో షుగరు వ్యాధిని తగ్గించే గుణాలు ఉన్నాయట. మానవులు తినటానికి కూరగాయగా పనికిరావడమే కాకుండా వారి వ్యాధుల్ని కూడా తగ్గించగలుగుతున్నానన్నసంతోషం ముందు ఈ ఎగతాళులు ఎంత మాత్రం నన్ను బాధించవు! అలాగే నువ్వు కూడా ముందు బాధపడటం మానెయ్యి. చక్కగా తిని ఆరోగ్యంగా ఉండు. చూడు నీరసంతో ఎలా చిక్కి శల్యమయ్యావో!". దాంతో దొండకాయ కొంత ఊరట చెందింది. 'అంతేనంటావా! నాకు ఈ లోకంలో గుర్తింపు ఉందంటావా?' ఇంకా పూర్తిగా అనుమానం పోక అడిగింది.

> మన గొప్పదనాన్ని ఇతరులు గొప్పగా చెప్పుకోవాలి కానీ మనకు మనమే గొప్పనుకోకూడదు.

చూడు దొండకాయ మిత్రమా! అసలు నీ గొప్పదనం నీకు తెలియడం లేదు. మానవుల్లోని మహా మహాకవులు అందగత్తెలైన స్త్రీల పెదవుల్ని 'దొండకాయ వంటి పెదవులు' అని నీతో పోలుస్తారు తెలుసా! నేవ్వెమో కథలు చదవవు. నీకేమో పుస్తకాలు చదివే అలవాటే లేదాయే! అతిలోక సుందరులైన రంభ, ఊర్వశి, మేనకల్లైనా ఎర్రగా పండిన దొండపండు వంటి పెదవులు' అంటూ పొగడాల్సిందే. నీ ప్రత్యేకత ఎవరికీ లేదు! అంటూ వివరించింది.

ఇప్పుడు దొండకాయకు ఇంకాస్త ధైర్యం వచ్చింది. ' నేనీ అందమైన ఆడవాళ్ళ పెదవుల్లా ఉంటానా' అనుకుంది. 'నేను ప్రత్యేకమైనదాన్నని నాకు తెలిసొచ్చింది. నాకు పిరికితనం పోయి ఆత్మవిశ్వాసం వచ్చింది. మరి ఈ పొట్లకాయ ఆగడాలు ఇలా భరించాల్సిందేనా! దీనికేం దారిలేదా!' మళ్ళీ బేలగా అడిగింది. దానికి కాకరకాయ సమాధానంగా దొండకాయ తల నిమురుతూ ఇలా చెప్పింది. 'చూడు మిత్రమా! ప్రతిదానికీ ఒక సమయమంటూ ఉంటుంది. ఆ సమయం వచ్చినపుడు ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది. దాని మాటలు పట్టించుకోవద్దు. సృష్టిలో ఎన్నో మొక్కలు ఉన్నాయి. ఏడిపించేవారిని వదిలేసి నీతో మంచిగా ఉండేవారితో స్నేహం చెయ్యి. ఏమి బాధపడకు. ధైర్యంగా ఉండు' అంటూ ఉపదేశించింది. దాంతో దొండకాయ పూర్తిగా శాంతించింది. పొట్లకాయను మరిచి మిగతా స్నేహితులతో సంతోషంగా ఉండసాగింది.

ఇలా ఉండగా ఒకరోజు ఉదయం నిద్రలేచేసరికి ఇంటి యజమాని పొట్లపాదును తీసేస్తున్నాడు. తీగలన్నీ పీకెసి చెట్లు మొదలును తవ్వేస్తున్నాడు. పొట్లకాయ విపరీతమైన బాధతో ఏడుస్తున్నది. తనను చంపొద్దని యజమానిని ప్రాధేయపడుతుంది మౌనంగా. యజమాని అలా దొండకాయకు అర్థం కాలేదు. ఎంటా అని పక్కనే ఉన్న కాకరచెట్టు వంక చూసింది.

అప్పుడు కాకరచెట్టు ఇలా చెప్పింది. రాత్రి యజమాని వాళ్ళ చిన్న కొడుకు చీకట్లో పొడుగ్గా పెరిగిన పొట్లకాయను చూసి పాము అని జడుసుకున్నాడట. రాత్రి నుంచి జ్వరం తగ్గలేదు. పిల్లాడు బాగా భయపడ్డాడు అందుకే యజమాని పొద్దున్నే ఈ చెట్టును పీకెస్తున్నాడు. చూశావా ఎప్పుడేం జరుగుతుందో ఎవరికీ తెలియదు.

నువ్వు దాని పొగరు చూసి భయపడ్డావు. దాని ఆకారాన్ని చూసి పొట్లకాయ గర్వించింది కానీ పిల్లాడు పామని ఎలా భయపడ్డాడో చూడు. మన గొప్పదనాన్ని ఇతరులు గొప్పగా చెప్పుకోవాలి కానీ మనకు మనమే గొప్పనుకోకూడదు.

నువ్వు ఇకనుంచైనా ఆత్మవిశ్వాసంతో మెలుగు. ఎవరేం చెప్పినా, ఎవరేం అన్నా పట్టించుకోవద్దు. నీ సంతోషమే నీకు ముఖ్యం.

అప్పటి నుంచీ దొండకాయ సంతోషంగా ఉండసాగింది. ఏడిపించే వాళ్ళను వదిలేసి స్నేహితంగా ఉండే వాళ్ళతో కలిసి ఉండసాగింది.

-డా॥కందేపి రాణిప్రసాద్
సెల్:9866160378

డబ్బుకు లోకం దాసోహం

డబ్బు అంటేనే విలువ
నీ దగ్గర డబ్బు ఉంటేనే విలువ..
నీకు అంటూ ఏడుంది విలువ
ఆ డబ్బు ఉంటేనే
నీకు ఇస్తారు విలువ.!

నేటికాలంలో డబ్బు లేకుంటేనే జబ్బు
ఆ డబ్బు నీ దగ్గర
లేకుంటే నువ్వే ఒక గబ్బు.!

పుట్టినప్పటి నుండి చచ్చేవరకు
అన్నింటా డబ్బుమయం లో..
డబ్బు లేకుంటే
జరగవు పుట్టుక-గిట్టుక
అనేవి నేటి కాల గమనంలో.!

జానెడు పొట్ట కూటికై
బ్రతుకు పోరాటంలో
డబ్బు సంపాదనకై వేట..
అది లేకుంటే సాగదు
ఈ బ్రతుకు చిత్రంలో ఏ ఆట.!

పూట గడవాలని పేదవాడు..
రోజు గడవాలని
మధ్య తరగతి వాడు..
తరతరాలకోసమని ధనవంతుడు..
ఎవడైనా బ్రతికేది డబ్బు కోసమే కదా..
ఆ డబ్బేలేకుంటే
బ్రతుకుపోరు సాగదుకదా..?

ప్రస్తుత జీవన విధానంలో
డబ్బు ఉంటేనే తృప్తి..
అది లేకుంటే
ఎలా ఉంటుంది సంతృప్తి?

డబ్బు ఉంటేనే పొరుతుంది పాచిక
అది లేకుంటే ఎలా సాగుతుంది
నీ నడక-నడవడిక?

అందుకే పైసాకే పరమాత్మ అనేది
నేటి తరం సూక్తి..!
డబ్బుకు లోకం దాసోహం అనేది
ఈ తరం
జీవితానికి ముక్తి..!!

-ఎన్.. రాజేష్
9849335757

సందిగ్ధం

నీడల్లా పొడుగ్గా పెరిగిన గతం ఛాయల్లో
రాటు దేలిన మస్తిష్కానికి
నిన్న రేపటి ఆకురాయి మీద పదును పెట్టుకుంటూ
ఒకవంక
కనిపించినది తిని అలసిన చోట విశ్రమించే
బండ బారిన అనాగరికతకు
చుక్కలు చుక్కలుగా వివేచన తాగిస్తూ
మొక్క నించి చెట్టు నించి విరిసీ విరియని పూమొగ్గనించి
మొనదేరిన ముళ్ళనించి
మెత్తగా నవ్వే విరిసీ విరియని ఆలోచనలు మొగ్గతొడిగిన క్షణం
మస్తిష్క వేదంలో ఒక నాటని మైలు రాయి.
నిన్నటి రాత్రి ఒడిలో మాయమై
తెల్లారి ఉదయంతో పాటు ఆవిష్కరింపబడే యావత్ ప్రపంచం
ఓనమాలు దిద్దించిన వేళ పాల సముద్రపు
పల్చని కాన్వాస్ మీద ముద్రించుకున్న తైలవర్ణ
చిత్రం
రోజుకో రంగును అద్దుకునే మస్తిష్కం
వాన మబ్బు చూస్తేనే పురివిప్పే నెమలి చైతన్యం
వర్షపు ఆగమనానికి వేచి చూచే చాతక పక్షి
రాలిన స్వాతి చినుకులు లోలోపల ఇముడ్చుకు
మంచి ముత్యాలు పొదిగే అల్చిప్పలూ
అడుగడుగునా నిస్వార్థ సౌందర్య సీమలే.
మనిషి వెర్రి మూర్ఖత్వాన్ని
మౌనంగా పరిహసించే వెటకారపు చెంపదెబ్బలే,
నాగరికత ముళ్ళదారిన ఒకవైపు ఔన్నత్యానికి చిత్రిక పడుతున్న మనసు
మరో వైపు అస్థిత్వానికి అహాన్ని పులిమి తైతక్కలాడిస్తున్న లాలస
సందిగ్ద సంఘర్షణలో మృగానికీ దైవికానికీ మధ్య
త్రిశంకు లాటి మధ్యస్తంలో మనిషి - ఎన్ని యుగాలో.

-స్వాతీ శ్రీపాద
8297248988

శ్వేతేజం !!

జ్ఞానసిరులు పండుతున్న
స్వర్ణభూమి నాదేశం !!
సంపదలను నింపుకున్న
రత్నగర్భ నాదేశం !!

వేదాలకు పుట్టినిల్లు
విశ్వమంత ప్రభవిల్లు !!
సకలకళలు విరాజిల్లు
విశ్వంభర నాదేశం !!

- పేరిశెట్టి బాబు,
9247170800

లోతైన భావాలతో.. "పరావలయం"

పుస్తక సమీక్ష



డబ్బుకన్నా పొదుపుగా అక్షరాలను తన కవిత్వంలో దాచుకుంటానంటూ సవినయంగా ప్రకటించుకునే కవి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ 2014లో తమ తొలి కవితా సంపుటి **"దుఃఖానంతర దృశ్యం"**తో సాహితీ లోకానికి చేరువైనారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్ఠాత్మకంగా భావించే "రంగినేని ఎల్లమ్మ పురస్కారాన్ని' తమ మొదటి గ్రంథంలోనే సొంతం చేసుకుని అందరి దృష్టినాకర్షించారు. 2021లో తమ రెండో కవితా సంపుటిని **"పరావలయం"** పేరుతో లోతైన భావాలకు చోటు కల్పిస్తూ ప్రకటించడం ప్రశంసనీయం. సమకాలీన సంఘటనలు.. సం తోషాలు.. పదే పదే పరామర్శించే విషాదాలు ప్రవీణ్ కుమార్‌గారి కవిత్వానికి వస్తువులైనాయి.

అభివ్యక్తిలో విలక్షణతను.. శిల్పంలో చతురతను ప్రదర్శిస్తూ ఇందలి కవితలకు జీవంపోశారు. ఇందులోని చాలా కవితలు ప్రముఖ పత్రికల్లో ప్రచురింపబడినవే కావడం విశేషం.

భావ ప్రకటనలో..భారమైన పద బంధాలకు తావివ్వక పోయినప్పటికీ.. సరళమైన భాషలోనే బలమైన కవిత్వాన్ని పండించడంలో ఆయన సఫలీకృతులైనారు.

ఆయన కవిత్వంలో మనిషికీ మనిషికీ.. మనిషికీ మనసుకీ మధ్య తెగిపోతున్న బంధాలను.. అనుబంధాలను.. చెవులుండీ వినలేక.. గొంతుండీ మాట్లాడలేని సందర్భాలను..చూస్తాం.. చుక్కలదారుల వెంట అడుగులు వేసే ఆలోచనలను.. దీపం తలాపున నవ్వుతుంటే సంధ్యవేళలు వెక్కిరించే సన్నివేశాలను వీక్షిస్తాం.

నమ్మకమైన అనుబంధాన్ని కాలదన్నటం నిన్నటి ముగ్గునీ తుడిపేసినంత సులభం కాదనీ చెబుతూ.. మొగ్గలు పువ్వులవుతున్న వేళ విరిగిన తోటలో వెన్నెల దుఃఖించే దృశ్యాలను.. సమూహంలోని సంగీత వాద్య పరికరం అపశ్రుతిలో మాటలు మౌనాన్ని సంభాషించే సంఘటనలను ప్రవీణ్‌కుమార్‌గారు "గాయాలను తుడుముకుంటూ" కవితలో ప్రకటించిన తీరు ప్రశంసనీయంగా ఉంది.

నవ తెలంగాణ వారు నిర్వహించిన షోయబుల్లాఖాన్ స్మారక పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన "సముచ్ఛేదం" కవిత ఆద్యంతం బాగుంది.

భూమి పుట్టినప్పుడే ప్రేమ పుట్టిందనీ, కత్తిమొనల మీదుగా నాగరికత నడిచి వచ్చిందంటూ 'సముచ్ఛేదము' కవితను ఆలోచనాత్మకంగా ఎత్తుకున్నారు. కవి ఈ కవితలో చక్కని కవితకు ఆభరణమైన 'సంక్షిప్తత'కు చోటు కల్పిస్తూ.. అలతి అలతి పదాలతో అద్భుతమైన భావాలను ఆవిష్కరించారు.

పక్షుల రెక్కల మీద..పశువుల భుజాలమీద.. ఊరి హృదయం మీద.. మతాలను ప్రతిష్ఠించామని వాపోయారు. పిల్లల పాదాల కింద.. మనుషుల మతిలనిండా కులాల పసరు పూశామని కవి తమ ఆవేదనను ప్రకటించారు.

సమూహంలో మునిగిపోతూ.. రణగొణ ధ్వనుల్లో శబ్దమౌతూ.. మానవ సంబంధాలకు వ్యాపారపు రంగులు పూసి.. సంబురపు వేళలకు సమాధికట్టి దుఃఖపు వాకిలో చేరగిల పడ్డామని బాధను వ్యక్త పరిచారు. మనిషి చూపు పరుచుకున్నంత మేర.. జాలి నదుల జాడ లేనంతవరకు.. పువ్వుల గుసగుసలు చీకటిలో చీకటై సాంప్రదాయపు వాకిట్లో శవాలవుతున్నాయని వాపోయారు. మనషుల మీదుగా. మనసుల మీదుగా నడక నేర్చిన వాడి మడత పేజీలను ఈ కవితలో కవితాత్మకంగా ఆవిష్కరించారు.

కవి ప్రవీణ్‌కుమార్‌గారు తాము ఎంపిక చేసుకున్న కవితా వస్తువును విలక్షణంగా.. పఠితుల్లో ఆసక్తిపెంచే విధంగా భావ వ్యక్తీకరణ చేయడంలో తమదైన ప్రత్యేకతను చాటుకోవడం విశేషం. **'అడుగులను చెరిపేసి నడకను కత్తిరించినప్పుడు'** కవితలో **"చూపు కంటిని మిగిలింది..అధికారం ఒంటరి దైప్పుడు.. తోడు నేనున్నా నంటూ చీకటి జత కట్టిందంటూ"** రాసిన ప్రారంభపంక్తులు కవితకు శోభను కూర్చాయి.

'పరిహాసం" కవితలో.. సంతోషాలను మింగిన సంధికాలంలో.. సకల ప్రాణికోటి దుఃఖం సాక్షిగా మనల్ని మనమే మరిచిపోతున్నామనీ.. అశాశ్వతమైన దేహం కోసం శాశ్వత మైన పేరును తుడిచివేస్తున్నామని వాపోయారు.

"మౌఢ్యము" కవితలో జీవితం రంగురంగుల ముగ్గ కాదనీ.. ఇంద్రధనుస్సు అంతకన్నా కాదనీ.. ఉదయించే సూర్యుని ఏకవర్ణమే జీవితమని తేల్చిచెప్పారు.

"లేనితనం" కవితలో ఇక తలుపులు మూసిన తర్వాత.. చడీలేదు-చప్పుడూ లేదనీ.. సీసాలు ఉన్నవి కానీ.. మాయల మాంత్రికుని బిరడాలులేవనీ.. బాటలున్నవి కానీ.. నడిచే పాదాలు లేవని దిక్కులు ఉన్నవి కానీ.. దిక్సూచి లేదంటూ మంచి ముగింపునిచ్చారు.

మేం నిప్పుల మీదుగా నడిచిన నిఖార్సయిన వాళ్లం. ఆకలితో అలమటించి అల్సర్లతో బాధపడ్డవాళ్లం మాటకోసం తల తాకట్టు పెట్టినవాళ్లం. మట్టి కోసం మరణాన్ని ముద్దాడిన వాళ్లం అంటూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పడ్డ కష్టాలను స్వాభిమాన పూర్వకంగా ప్రకటిస్తూ **'జాగ్రత్త'** కవితను రూపుదిద్దారు. తెలంగాణ ఇంక తెలివిలోనే ఉన్నది. నీ తొండి ఆటల తొడలు విరిచేందుకు.. సాహసమై నిలబడ్డదని ఆత్మగౌరవాన్ని చాటారు.

నా కలలను ఎవరో ఎత్తుకెళ్లారు పున్నమి వెన్నెల్లో, పూదోటల్లో పరిమళమై విహరిస్తున్న నా కలలను ఎవరో ఎత్తుకెళ్లారు.. తొలిసంధ్య వాకిలిలో విరిసిన పూల జాడల్లో వెచ్చని పొత్తిళ్ళను వెతుక్కుంటూ వెళ్లిన నా అడుగుల కలలను ఎవరో ఎత్తుకెళ్లారంటూ **'పరావలయం'** కవితను రూపుదిద్దిన తీరు బాగుంది. ఎదురుచూపుల ఇంటి గుమ్మం నవ్వునై మొగ్గలు దోసిట్లో

పువ్వులవుతున్న సమయాన
నా కలల కన్నులను ఎవరో ఎత్తుకెళ్లారు'అంటూ చక్కని ముగింపునిచ్చారు.

"స్వాప్నికుడు" కవితలో రైతంటే మట్టితో మాట్లాడి నీటి తలనిమిరి.. మట్టినీ నీటిని సంగమింపజేసి విత్తనానికి పురుడు పోసే ప్రాణదాత అని రైతన్నను కొనియాడారు. పాలకుండై పిల్లల కడుపునింపి మనకు బువ్వై బక్కచిక్కిన జీవదాత అంటూ అన్నదాతను ఉన్నతంగా ఆవిష్కరించారు.

తెలంగాణ కొప్పులో కాళేశ్వరం నీటికి నడక నేర్పిన మహోజ్వల ఘట్టం అంటూ **"ఒక స్వప్నం తర్వాత"** కవితలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీరు ఎత్తునెరుగు..తెలంగాణ పంట్లె వెలుగు అంటూ ముగించారు.

"విషాదగుళిక"లో అతివలపై జరుగుతున్న అకృత్యాలను ఎండగట్టారు. ఆర్ద్రమైన భావాలతో రూపుదిద్దుకున్న ఈ కవితలో మానవ అనుబంధాలకు భంగకరమైనప్పుడు అంగచ్ఛేదన ఇక అందరికీ ఆమోదమేనని కవి అభిప్రాయపడ్డారు.

"నిజమైన మనిషి" కవితలో బతుకంటే మురికి వాసనలు కాదనీ.. పూల సుగంధాలున్న సున్నితమన సుడనీ..జీవితాన్ని వెక్కిరించిన వెట్టిని కాదని దురలవాట్లను తగులబెట్టి మనసులోని మాలిన్యాన్ని కడిగిన మహనీయుడు జ్యోతి పూలే అని.. ఆయన ఈనేల మీద నడిచిన నిజమైన మనిషి అంటూ కొనియాడారు.

సినారె ఏడని కాలము కలవరపడుతున్నదనీ.. పాటంటే అతడే అతడంటే పాటే.. ఇప్పుడు పాట అతడు లేక..అంగట్లో కాటగలిసిన బాటయ్యిందని అంటూ **'అతడు లేక పాట లేదు'** కవితను రాశారు.

'శ్రీదేవి' కవితలో సౌందర్యం నీముందు మోకరిల్లిందనీ.. నీకనుప్పల కదలికలకు కాలం నిలిచిపోతే యవ్వనం నీ దోసిట్లో అమృతపు నవ్వయిందని వసంతం వాకిట్లో నీవు రాలిపోయాక.. పువ్వులు నీ వియోగాన్ని తట్టుకోలేక కన్నీటి ధారలై కరిగిపోతున్నవనీ సినీనటి శ్రీదేవికి కవి అక్షరాంజలి ఘటించారు.

రాజ్యం విసిరిన పాచికకు
మిత్రులు మాటలతో దూరమైనా
శత్రువులు ఆయుధాలతో దరిచేరినా
కాళ్ళకింది నేల కాదని వెళ్లిపోయినా
అక్షరం ఇస్తున్న భరోసానే
ఉద్యమానికి ఊపిరవుతుందని..

నేటి మనిషికి రేపటి శ్వాస అవుతుందంటూ **"అక్షరం ఎప్పటికీ కుట్ర కాదు"** కవితలో ప్రకటించిన తీరుబాగుంది. అక్షరం వికసించి కవిత్వం రెపరెపలాడుతున్నప్పుడు రాజ్యం గుండెలో చలి మొదలవుతుందంటూ కవులు, రచయితల శక్తిని ప్రతిఫలింపజేస్తూ వరవరరావు నిర్బంధాన్ని నర్మగర్భంగా ప్రస్తావించారు.

చీకటి పలకరింతలు..ఆకలి కలవరింతలు..కరువునేల వెక్కిరిం తలు.. సరిహద్దులు ఆవలి ఆయుధాల వెర్రి చూపులు విసురుతున్న సవాళ్ళ మీదుగా మనదేశం పునర్నిర్మాతమవుతూనే ఉందంటూ **'హోమీ'** కవితను తీర్చిదిద్దారు.

ఇలా.. ఈగ్రంథంలోని కవితలన్నీ లోతైన భావాలను మోసుకొచ్చాయి.

కవి ప్రవీణ్‌కుమార్ విలక్షణమైన అభివ్యక్తితో రాసిన కవితలు అందరినీ ఆకట్టుకుంటాయి.

'వికర్ణ' వేసిన ముఖచిత్రం గ్రంథానికి నిండుశోభను కూర్చింది.

చక్కని అనుభూతులను పంచుతూ చిక్కని కవిత్వాన్ని పండించిన కవి ప్రవీణ్‌కుమార్‌గారికి అభినందనలు తెలియజేద్దాం.

మున్ముందు మరిన్ని సమాజహిత రచనలు ఆయన కలం నుంచి జాలువారాలని కోరుకుందాం.

ప్రతులకు: ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ ,ఫ్లాట్ నెం.67, ఫ్లాట్‌నెం. 202, స్వప్నాస్ రామకృష్ణాహైట్స్, సారథి హౌసింగ్ సొసైటీ, మౌలీనగర్,హైదరాబాద్-18
సెల్: 98490 82693

- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

అక్కడ వంతెన వుంటే బాగుణ్ను

ఆటు పోటుల్ని
ఎదుర్కొని
అక్కడి వరకూ
వస్తున్నాను.

శిథిలమై
కూలిపోయిన గోడలు
బంధుత్వాలన్నీ
రాలిన ఇటుకలు

ఇటువైపు నిచ్చెనతో
ఎక్కుతున్న వాళ్లున్నారు
అటువైపూ ఆత్రుతగా
పైపైకి ఎగబాకి
ఇటు చూస్తున్న వాళ్లున్నారు

శూన్యం
ఇరువుర్ని వెక్కిరిస్తున్న దృశ్యం
కలిసే ప్రయత్నం
ఎవ్వరూ చెయ్యరేం

అటు నువ్వు వెళ్లాలి
ఎలా అనే ప్రశ్నల వర్షం
ఎంత కాలాన్ని మింగేసిందో..
అటులేని ఉత్సుకత
నాకెందుకు..!?
ఈ భేషజం నిన్నెంతగా
వెనక్కి నెట్టిందో..
నీ ముందడుగే కదా
ఓ కొత్త కలయికకు శ్రీకారం.

నిజంగానే...
అక్కడ వంతెన వుంటే బాగుణ్ను

-డా.కటుకోర్ముల రమేష్
సెల్:9949083327

స్వచ్ఛమైన నది....

నదిలో స్వచ్ఛమైన
నీరున్నంత వరకే
నదికి మంచి పేరు

నదికి నమస్కారం
నదిలో మునకలు
నిర్మలంగా నిశ్చలంగా
పారుతున్న నదిలోనే
భక్తుల సూర్య నమస్కారం.

బురద.....నదిలో
నీరులేని...నదిలో
మురికి.....నదిలోమునిగేదెవరు?
మంచినీరున్న...నదిలోనే
మూడుమునకలు
నిష్టతో సంధ్యావందనం

ఏ నదిలోనైనా ఏ కాలువలోనైనా
నీరుంటేనే...విగ్రహాల నిమజ్జనం
నీరుంటేనే...పడవ ప్రయాణం
నీరుంటేనే...విహార యాత్రలు
లాహిరి...లాహిరి...లాహిరిలో...
ఓహోజగమే ఊగెనుగా తూగెనుగా ఆ...ఆ
అంటూ ఖుషీఖుషీగా కూనిరాగాలుతీస్తూ
హాయి హాయిగా అందరు ఆనందంగా
విహరించేది... సేదతీరేది...
విశ్రాంతిపొందేది
మంచి దారిలేని...ఊరు
మంచి పేరులేని...మనిషి
మంచి నీరులేని..."నది" నిరూపయోగమే
అరిషడ్వర్గాలతో రగిలే
"మది" అగ్నిగుండమే

-పోలయ్య కవి కూకట్లపల్లి
9110784502

ప్రకృతికం

నింగి నేల మధ్య
పరుచుకున్న సహజ సౌందర్యం!
చుక్క బొట్టుతో
పొదుచుకున్న పచ్చని మైదానం!

చిన్న విత్తుతో
విచ్చుకున్న మహావృక్ష జాలం!
వివిధ రకాల
బహు విధాల
విస్తారంగా నిస్తేజంగా
అలుముకున్న ప్రకృతి కోణం!

పంట చేనులతో అందంగా
పూల మొక్కలతో చందంగా
నది జలాలతో సహజంగా
వాగులు వంకలు హరితమయంగా
అరణ్య దివిలో ప్రభాత సిద్ధంగా
కాల ఋతువులో అనుకూల పవనంగా
వనమూలికల దివ్య ఔషధంగా...

పచ్చదనం చీరెల మారిన
సౌగంధాల సోయగం
ప్రకృతి సుమ కుసుమము
ఉషోదయపు కిరణాలతో
ఊపిరి పోసుకున్న ఆహ్లాద ప్రపంచం!

సుగంధ పరిమళాలతో
మనసుకు ఉషస్సుల
అవనిపై వెలసిన
చల్లని గాలుల ప్రవహం
అమృత దామము ప్రకృతి నీలమేఘం!

ప్రకృతి ఒడిలో జీవితం
చివరి మజలీకి వరకు
స్వాగతం పలుకుదాము
అందాల స్వర్గాన్ని ఆస్వాదిద్దాం!!

-పగిడిపల్లి
సురేందర్ పూసల
9290701508



సెల్: 9440622781



రాతిని చీల్చి
వస్తుంది మొక్క
రాతి గుండె కరిగితె
రాదా కన్నీటి చుక్క!

అమ్మే వస్తువుపై
వ్యాపారి పేరే..
రైతు పండించే గింజపై
తినే వాడి పేరే!

ఉప్పెక్కువయితే
రక్తపోటు
సముద్రానికందుకే
ఆటుపోటు!

అందరి నోట
అన్నం బుక్క
అందించే రైతు కంట
నీటి చుక్క!

కూర్చొని తింటే
కొండలు కరుగుతాయి
తిని కూర్చుంటే
కండలు పెరుగుతాయి



పేదవాని కోపం
పెదవికి చేటు
పెద్దవాని కోపం
పదవికి వేటు!

చెట్లు పెంచితే
వనం
మంచం పంచితే
జీవనం..

అంతరాల అడ్డు తొలగించరా

నిజం చెప్పినా
అబద్ధమాడినా
నీతితో బతికినా
అవినీతిలో చిక్కినా
ఉన్నోడి దారి వేరే..!
లేనోడి తొవ్వ మారదే..!!

దినమంతా శ్రమించినా
దేహం హవనం చేసుకున్నా
పొద్దుతో పోటీపడుతున్నా
హద్దుమీరి కష్టపడుతున్నా
ఉన్నోడి ఆస్తి పెరుగబట్టే..!
లేనోడి దేహం కరుగబట్టే..!!

గజం భూమి లేకున్నా
డజను మంది పిల్లలున్నా
అప్పులెన్నో మెడ చుట్టుకున్నా
నిప్పులా మండుతున్నా
నిజాయితీ వీడకుండే..!
బతుకు పోరు తప్పకుండే..!!

అంతరాలు తగ్గేదెప్పుడు
ఆస్తి పంపకాలు జరిగేదెప్పుడు
సమన్యాయం కూరేదెప్పుడు
సంఘమున మార్పు వచ్చేదెప్పుడు
కష్టం ఒకడిదాయే..!
అనుభవించుడింకొకడాయెను..!!

కదనమందు దూకరా
కర్రుకాల్చి వాత పెట్టరా
అంతరాలు తొలగించరా
అభివృద్ధికై బాట వేయరా
సమన్యాయముకై పోరు చేయరా..!
సమసమాజం నిర్మించరా..!!

-పసుల.శంకర్
9542181301

ఫలించిన ప్రయోగం

(కథ)

హఠాత్తుగా మిట్టమధ్యాహ్నం వచ్చిన అరుణని చూసి అంత ఎండలో వచ్చినందుకు ఒక ఆశ్చర్యం, ఎన్నాళ్ళయిపోయింది దీన్ని చూసి అని మరో ఆనందపు ఆశ్చర్యం రెండూ కలగలసి ఒక్క నిమిషం మాటామంతీ లేకుండా నిలబడిపోయింది నీరజ.

"ఏవిటి తల్లీ దెయ్యాన్నో, భూతాన్నో చూసినట్టు అలా నిలబడిపోయావు" స్నేహితురాలిని తోసు కుంటూ లోపలికి వచ్చి సోఫాలో వెనక్కి వాలింది అరుణ.

ముందు చల్లటి మంచినీళ్ళు పట్టుకుచ్చి అందించింది నీరజ ఎండన పడొచ్చావు అంటూ.

"పడి రాలేదులే బస్సులోనే వచ్చా" గ్లాసందుకుంటూ నవ్వింది.

"దెయ్యాన్నో, భూతాన్నో చూసినట్టు అంటారు కదా ఆ రెండింటికీ తేడా ఏవిటంటావు?" ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ ధర్మసందేహం అడిగింది నీరజ.

"ఏవుందీ దెయ్యాన్ని దెబ్బతో వదిలించు కోవచ్చు, భూతాన్ని నివృత్తితోనే వదిలించుకోవాలి."

"ఏవిటో నీ మాటలు, కాస్త విశ్లేషించి చెప్పు బాబూ!"

"దెబ్బకి దెయ్యం వదిలింది అన్న మాట ఉందిగా. అందుకే దెయ్యాన్ని దెబ్బతో వొదిలించు కోవచ్చు అన్నాను. ఇంకపోతే అనుమానం పెనుభూతం అంటారు కదా అందుకని అనుమాన నివృత్తితో భూతాన్ని వదిలించు కోవచ్చు. ఇదీ రెండింటికీ ఉన్న తేడా అని నా మాటలకీ అర్థం. బాగా చెప్పాను కదూ భక్తాగ్రేసరా! బోధపడిందా" కుడిచెయ్యి అభయహస్తంలా పెట్టి నాటకీయంగా అంది.

"బావుంది నీ థియరీ. ఎన్నాళ్ళయిపోయింది మనం కలుసుకుని. మీరు ఇల్లుమారి వెళ్ళిపోయాక మేము ఈ కొసన మీరు ఆ కొసన అన్నట్టుగా అయిపోయాం ఈ సిటీలో. ఒకే ఊళ్ళో ఉన్నాకూడా దూరాభారాల మూలంగా కలవడమే కుదరట్లేదు."

"ఔను. ఈ రోజైనా అనుకోకుండా రావడం అయ్యింది నాకు".

ఆ మాటలంటున్నప్పుడు అరుణ మొహంలో బాధ కదలాడటం గమనించింది నీరజ. "ఏమైంది అరుణా!" అంటూ ఆమె భుజంమీద చెయ్యి వేసింది. ఆ చేతిని అలాగే పట్టుకుని చిన్నగా నిట్టూర్చింది అరుణ.

"మా ఆఫీసులో పనిచేసే వీరభద్రయ్య ప్రవర్తన రాను రాను మరింత ముదిరిపోయింది. ఆయన చెయ్యవలసిన పని కూడా సగానికి సగం మా తోటి ఉద్యోగిని సుమతిమీద పడెయ్యడమే కాకుండా తనని మానసికంగా చాలా వేధిస్తున్నాడు. భార్యాపిల్లలూ ఉన్నవాడే. అయినా కూడా తనని పెళ్లి చూసుకోమని పేదరికంలో మగ్గిపోనక్కర్లేదనీ సుఖపెడతాననీ రోజూ తన చెవిలో నసపెడుతూ ఇంకా చాలా చాలా అసభ్యకరమైన మాటలతో తనని హింసపె డుతున్నాడు. ఎవరితోనైనా నామీద చెప్పానంటే నువ్వే నా వెంట పడుతున్నావని చెప్తానని బెదిరిస్తున్నాడుట. నాతో చెప్పుకుని ఏడ్చింది. ఉద్యోగం మానెయ్యడానికి లేదు. ఇల్లు గడవదు. వాళ్ళ నాన్న సవ్యంగా ఏ ఉద్యోగమూ చెయ్యడు. ఇప్పుడు కొన్నేళ్ళుగా అసలేమీ చెయ్యట్లేదు. తను పని వదిలెయ్యడానికి లేదు".

"అయ్యో పాపం! మరి దీనికి పరిష్కారం ఏమిటి?" మాట్లాడుతూనే వంటింట్లోనే వెళ్ళి తినడానికి స్వీటూ, హాటూ పట్టుకొచ్చింది నీరజ.

"ఆ సుమతి వాళ్ళిల్లు ఇక్కడికి రెండు కిలోమీటర్లే. వాళ్ళింటికెళ్ళొస్తున్నారు. ఇంత దూరం వచ్చి కూడా నిన్ను కలవకుండా వెళ్ళడానికి మనసొప్పలేదు అందుకే ఇంటికెళ్ళిపోయేముందు ఇటొచ్చాను." తను ఈ రోజు నీరజని కలవడానికి సందర్భం ఎలా వచ్చిందో చెప్పింది ముందు.

"ఇద్దరూ కలిసి ఏమాలోచించారు ఏం చేద్దామనుకుంటున్నారు?"

"ఆఫీసర్‌గారి దృష్టికి తీసుకువెళ్ళాలనుకుంటున్నాం. ఆయనే ఏదో ఒకటి చెయ్యాలి మరి."

ఎందుకోగాని దానివల్ల ఆ మనిషిలో మంచిమార్పు కలగదేమో అనిపించింది నీరజకి.

"చూడు అరుణా! ఆఫీసర్‌గారు మహా అయితే అతనికి వార్నింగ్ ఇవ్వడంగానీ, కొద్దిరోజులు సస్పెండ్ చెయ్యడంగానీ చేస్తాను. ఇంకా ఆ దుష్టుడు మారకపోతే ఇక్కడినుంచి వేరే ఊరికి బదిలీ చేస్తారు అంతేగా. ఆ కొత్తచోట మళ్ళీ యధాప్రకారం అక్కడ ఆఫీసులో పనిచేసే మహిళ ఎవరితోనైనా ఇదే భాగవతం మొదలుపెడతాడు. అయినా మనిషి మారలేదూ అని పాడుకోవాలి మీరంతా."

"మరేం చెయ్యాలి? నీకు ఏమైనా మంచి ఆలో చన వస్తే చెప్పు. నీరజా!"

"ముందు అవి తిను. ఇద్దరికీ కాఫీ కలిపి తెస్తాను ఈలోపల చక్కటి ఆలోచన ఏదో ఒకటి తట్టక పోదు నాకు" అని స్నేహితురాలికి ధైర్యం చెప్పి వంటింట్లోకి వెళ్ళింది నీరజ.

తాను అన్నట్టే కాఫీ తాగడం పూర్తయ్యేసరికి ఓ కొత్త ఆలోచన బుర్రలో వెలగడం ఆ వెలుగు స్నేహి తురాలి కళ్ళకి కట్టినట్టు చూపించడం చేసింది నీరజ.

"వెన్నెల్లో గోదారిలా నీ కొత్త ప్రయోగం మెరుస్తోంది కానీ ఫలిస్తుందంటావా?" నీరసంగా అడిగింది అరుణ.

"టిఫినీలు తిన్నావు. కాఫీలు తాగావు. బలం పుంజుకురావాలిగానే లంఖణాలు చేసినదానిలా అంత నీరసం వచ్చిందేమిటి? చూడు తల్లీ! కొత్త కొత్త ప్రయోగాలు చెయ్యాలి తప్పదు. పాత చింతకాయ పచ్చడి పత్యానికి పనికొస్తుంది. నిజమే కానీ ఇక్కడ మనం పత్యం పెట్టబోవట్లేదు. విరుగుడూ ముందు ఇవ్వబోతున్నాం. కొత్త ప్రయోగం ఫలి స్తుందో లేదోనని కదా నీ అనుమానం. ఫలించకపోతే అప్పుడెలాగో పాత వైద్యాలు ఉండనే ఉన్నాయిగా."

బాగా ఆలోచించిన మీదట నీరజ చెప్పినదే సరియైన మార్గంలా తోచింది అరుణకి.

ఆ రోజు ఆదివారం. అరుణ, సుమతి, వాళ్ళ ఆఫీసులో పనిచేసే మరో ఆరుగురు మహిళలు అందరూ కలసి కలకలలాడుతూ వీరభద్రయ్య ఇంటి కి చేరారు.అతని భార్య ఆశ్చర్యంగా ఎవరు వీళ్ళం దరూ. ఎందుకొచ్చారన్నట్టుగా చూస్తూ నోటమాట రానట్టే నిలబడింది. పైగా అందరి చేతుల్లోనే స్వీట్ బాక్సులు పళ్ళూ ఉన్నాయి. అందరూ వీరభద్రయ్య భార్యకి నమస్కరించారు.

సుమతి చిరునవ్వుతో ఆవిడవంక చూస్తూ అంది "మేడమ్! మేమందరం వీరభద్రయ్యగారి అక్కచెల్లెళ్ళం. అక్కచెల్లెళ్ళు వచ్చారని చెప్పి ఆయన్ని ఒకసారి పిలుస్తారా మేడమ్! మీరు కూడా వచ్చి కొంచెంసేపు మాతో గడపమని కోరుకుంటున్నాను." అందరికీ తను కూడా నమస్కరించి భర్తని పిలవడా నికి లోపలికల వెళ్ళింది ఆవిడ.

"ఏమండీ మీ అక్కచెల్లెళ్ళు వచ్చారండీ మిమ్మల్ని కలవడానికి".

"నాకు అక్కచెల్లెళ్ళు ఎవున్నారు?"

ముందు గదిలో ఉన్న అందరికీ వినపడింది ఆమాట. "ఇంతమంది అక్కచెల్లెళ్ళు మీకుంటే అలా అంటారేమిటి సార్?"

ఆ గొంతు సుమతిది అని గుర్తుపట్టాడు వీరభద్రయ్య. చటుక్కున ముందుగదిలోకి వచ్చాడు. వేసకాలే వాళ్ళావిడ కూడా వచ్చింది. "మీరూ, అన్నయ్యగారూ ఇద్దరూ అలా కూర్చోండి వదినగారూ!" అంటూ అరుణ, సుమతి ముందుకి వచ్చారు. వీరభద్రయ్య మొహంలో కత్తివాటుకి నెత్తురుచుక్క లేదు.

"అన్నదమ్ముల మంచి కోరుతూ వాళ్ళ దీవెనలు, శుభాకాంక్షలు అక్కచెల్లెళ్ళు పొందడం ఆనందదాయకం కదండీ!" మంచి కోరుతూ అన్నప్పుడు ఆ మంచి అనే పదాన్ని సుమతి ఎంతో ఒత్తి పలకడం గమనించింది అరుణ. వాళ్ళు తెచ్చినవీన్న ఒక్కొక్కరే ఆవిడ చేత

అసాధారణ ప్రతిభాశాలి పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌కు **ఆకృతి- గురజాడ పురస్కారాన్ని** ప్రదానం చేస్తున్న రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డా॥వకుళాభరణం కృష్ణమోహన్ రావు,ఆకృతి సుధాకర్, అచ్యుత జగదీష్ చంద్ర

ఆరున్నర దశాబ్దాలు గా సాహితీ రంగంలో ధృవ తార గా వెలుగుతున్న అసాధారణ ప్రతిభాశాలి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఉదయం బంజార హిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోనీ ఆయన కార్యాలయం లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సుప్రసిద్ధ రచయిత, సంఘ సంస్కర్త, నాటకకర్త గురజాడ అప్పారావు పేరిట ఏర్పాటు చేసిన ఆకృతి- గుర జాడ పురస్కారాన్ని ముఖ్య అతిథిగా ఆయన ఆచార్య కొలకలూరి ఇనాక్ కు అందించి ప్రసంగించారు..ఒక విశ్వ విద్యాలయ ఉప కులపతి గా,ఏపీ సాహిత్య అకాడెమీ చైర్మన్ గా పనిచేసినా ఆయన సాహితీ సేద్యం కొనసాగడం అద్భుతం అన్నారు. ఆయన గుర జాడ లాగా అనేక సాహిత్య ప్రక్రియల్లో అభినివేశం ఉండడం వల్ల ఆయనకు గురజాడ సాహితీ పురస్కారం అందజేయడం ఎంతో సమంజసం అన్నారు. ఆయన వయస్సు 84 అయినా 48 లా కనిపిస్తూ సాహిత్య సేవ చేస్తున్నారు అన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ బి.సి.కమిషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ,సామాజిక అంశాలు ఇనాక్ రచనల్లో విశేషంగా కనిపిస్తాయి అన్నారు.కవిత్వం,కావ్యం, నాటకం ప్రక్రియ ఏదైనా ఇనాక్ ముద్ర స్పష్టంగా అయా రచనల్లో ప్రస్పుటం గా అవగతమతుంది అన్నారు.ఆయన కలం నుండి జాలువారిన అన్ని ప్రక్రియల్లో అసాధారణ ప్రతిభ చాటుకున్నారు అన్నారు.పదిహేనెళ్ళ వయసులో ప్రారంభం అయిన ఆయన రచనా వ్యాసంగం అప్రతిహతంగ కొనసాగుతోంది అన్నారు.

కార్య క్రమానికి ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు.ఇనాక్ తన ప్రతిస్పందన ప్రసంగం లో చిన్ననాటి నుంచి తన జీవితం లోని చేదు అనుభవాల నుంచే తన రచనా వ్యాసంగం ప్రారంభం అయింది అన్నారు..మంత్రి స్వయంగా ఆహ్వా నించి వారి కార్యాలయం లో ఈ పురస్కారం ఎంతో ఆత్మీయమైన ది గా భావిస్తానని చెప్పారు..ఇంకా ఈకార్యక్రమంలో హైదరాబాద్ ఫిక్కీ నీఎండీ అచ్యుత జగదీష్ చంద్రతో పాటు పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

నీతి మణిపూసలు

చదువంటే సంస్కారం
లేకుంటే చీత్కారం
చదువు సంధ్య లేని బ్రతుకు
సమాజాన వ్యర్థకారం

ఆపదను నెరుగునతడు
అడ్డుదార్లను వెతకడు
ఆచరించి చూపుతూ
అడుగు ముందుకేస్తాడు

అమ్మ చెప్పె నీతులు
తెచ్చు నెన్నో మార్పులు
అమ్మ సూక్తులే నరునకు
తరిగి పోని ఆస్తులు

నిన్ను గన్న వాళ్ళకు
విద్య నేర్పు గురువుకు
జీవితాంతము ఋణపడు
నిన్ను గన్న ఊరుకు

అన్న తోడు జన్మరా
అనురాగపు ఆస్తిరా
అన్నలేని జన్మము
నీరు లేని చెరువురా

అమ్మ మనసు నెరిగి నోడు
అమ్మ భాష నెరుగుతాడు
అమ్మ మనసు నెరుగకుంటె
అమ్మ భాష మరుస్తాడు.

-వై .గణేష్,
10వ,తరగతి,MPHS PVRM
పోతిరెడ్డిపల్లి,కోస్గి, నారాయణపేట జిల్లా.
8125428455.

సామరస్యపు తొలకరులై...

ఎన్నెన్ని విద్వేషపు గుట్టలు
ఎదురైనా ఖాతరుచేయని
సౌభ్రాతృత్వపు నదీప్రవాహమై
మనం ముందుకు
పురుకుతూ వుండాలి...
జనజీవన వృక్షవాహిని
పచ్చదనాల శాంతివచనాలతో
పరిఢవిల్లుతూ వుండాలి...
యెదల వైషమ్యాల పగుళ్లను
ఆత్మీయతా పైర్ల రాగాలు
తొలగిస్తూవుండాలి...
గ్రీష్మాల అలజడులతో నిరంతరం
సతమతమయ్యే మనం
ఇప్పుడు
సామరస్యపు తొలకరులై
మన ఆశయాల మేఘాలు
నిండుగా వర్షించాలి...
పలకరింతల పూల పరిమళాలతో
మన హృదయాలు
పులకించిపోవాలి...
రేపటి వసుధైక చైత్రాలు
మన బ్రతుకులకు కావాలి ఛత్రాలు...

- డాక్టర్ కొత్వాలు అమరేంద్ర
సెల్: 9177732414

మంచి-చెడు

(కథ)

భోరున కురిసిన వర్షానికి ఆకాశం తేటపడినట్లు నిర్మలంగా ఉంది. ఇంద్రధనుస్సు ఒక అలంకరణలా ఉంది. అప్పటిదాకా ఎండకు విసిగిపోయిన చెట్లు ఆనందంగా తలలాడిస్తున్నాయి. గాలికి కొన్ని ఆకులు, పువ్వులు నేలపై రాలడంతో నేలంతా పట్టు తివాచీలా కళకళలాడుతోంది. ఈ వాతావరణానికి నెమలి పురివిప్పి నాట్యం చేస్తోంది. ఇలాంటి సమయంలో ఒక వారగా జింక, అదే వరసలో మరో వార పులి ఉంది. జింక భయం భయంగా ఒక వారగా ముడుచుకు పోతుంటే పులి మాత్రం ఏమాత్రం భయం లేకుండా వెన్ను విరిచి నేలపై పొర్లాడుతోంది. అది గమనించిన జింక మెల్లగా బయటపడదామని ఎదురు చూస్తోంది. అది చూసిన పులి మెల్లగా జింక వద్దకు వెళ్ళి స్నేహ పూర్వకంగా చేయి వేసింది. వెంటనే జింక మరింత మురిసిపోయి పులికు దగ్గరగా జరిగింది. ఏదో ఆ జింకపిల్ల తన బిడ్డే అన్నంతగా పులి ప్రేమగా తడుముతోంది. ఇది వింతే కదామరి! ఈ దృశ్యాన్ని కూడా కెమెరాలో బంధించడానికి జనం ప్రయత్నిస్తున్నారు. ఆ రోజు వచ్చిన జనానికి ఎంతో ఆనందంగా ఉంది. ఎందుకంటే కనీ వినీ ఎరుగని దృశ్యాలు కెమేరాకు చిక్కుతున్నాయి. అది గమనించిన ఒక తోడేలు మెల్లగా జింక వద్దకు వచ్చింది. ఉలిక్కిపడ్డ జింక ఒక్క ఉదుటున దూరం జరిగి.. "ఓయ్! తోడేలు మామా! నాకు పులితో స్నేహం ఉంది. నన్నెవ్వరూ ఏమీ చెయ్యలేరు. పులికి నేనంటే అమితమైన ప్రేమ. నువ్వు కనుక నన్ను ఏమయినా చేసావంటే ఇంకేముంది? పులి ఊరుకుంటుందా? నిన్ను నమిలి మింగేస్తుంది. మర్యాదగా పక్కకు జరుగు" అంది దర్పంగా.

ఆ మాటలు విన్న తోడేలు ఉలిక్కిపడి "నిజమే కదా? ఇదేంటి? ఈ జింకకు పులితో స్నేహం ఏమిటి? అదెలా కుదిరింది? అనుకుంటూ మరింత ముందుకు కదిలింది తోడేలు ...

"నిజమే! జింకంటే ఆ పులికి ప్రాణం. జింక దగ్గరకు రాకుంటే తెచ్చుకుని మరీ కడుపులో పెట్టుకొని దాచుకుంటోంది. ఆ జింకపిల్ల ఎక్కడికి వెళ్ళినా తననే అనుసరిస్తోంది. అది గమనించిన తోడేలు "అమ్మో! నిజమే.. జింకకు పులితో దోస్తీ కుదిరింది. అనుకుంటూ వెనకడుగు వేసింది. అలాగే ఒకసారి నక్క, మరోసారి ఎలుగుబంటి, మరోసారి అడవి కుక్క ఇలా జింకను తినిపారేయగల సత్తా ఉన్న జంతువులన్నీ వచ్చి జింక గొప్పదనాన్ని గమనించి పారిపోయాయి. దాంతో జింకకు ఎక్కడలేని గర్వం వచ్చేసింది. ఇక ఈ అడవిలో తనను ఎవరూ ఎదిరించేవారు లేరనే ధైర్యాన్ని పోగేసుకుంది. ఒక్క జింకే కాదు అడవిలో ఏ జంతువు వచ్చినా సరే ఈ పులి ఎవరినీ ఏమీ అనడం లేదు. వీలయితే ఒకసారి తాకుతోంది అంతే. అది గమనించిన జంతువులన్నీ, ముఖ్యంగా సింహం ఆ విషయాన్ని ఆ నోటా ఈ నోటా విని, తాను కూడా ఒకసారి ఆ దృశ్యాన్ని తిలకించాలని బయలుదేరింది. తాను విన్నది నిజమే. పులితో జింక ఆట. అదెలా సాధ్యం? కాస్సేపటికి సింహానికి ఒక ఆలోచన వచ్చింది. తాను కూడా జింకతో చనువుగా వుంటే ఒక వార్త అవుతుందని భావించి సింహం కూడా జింకను ముద్దాడసాగింది. దాంతో జింకకు మరింత అహంకారం పెరిగిపోయింది. ఈ అడవికి తానొక యువరాణి అనుకుని విర్రవీగింది కూడా .. కానీ ఇతర ఏ జంతువు వచ్చినా సింహం ముందుకు ఉరికేది. కానీ జింకతో మాత్రం చనువుగా ఉంటోంది. అది గమనించిన జింక ఆనందానికి పట్టపగ్గాలు లేవు.

పచ్చికను మేసే తన బిడ్డను వెదుక్కుంటున్న తల్లి జింక ఆ నోటా ఈ నోటా తనబిడ్డ చేష్టలు విని వణికిపోయింది. తన బిడ్డను వర్షం వస్తోందని దాచి బయటకు ఆహారానికి వెళితే బిడ్డేమో ఇలా చరిత్ర సృష్టిస్తోందా? అనుకుని వణికిపోతూ ఆ చోటకు వెళ్ళింది. ఒక వైపు పులి, మరోవైపు సింహం రెంటితోనూ ఆడుతుండటం గమనించిన తల్లి జింక ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇదేమిటి? వీటితో ఆటలు ఎలా సాధ్యం? అసలు తన బిడ్డను ఎందుకు అవి ముద్దుగా చూసుకుంటున్నాయి? అని ఏమీ పాలుపోక తల్లి జింక అక్కడక్కడే తచ్చాడుతోంది.

క్రూర జంతువులతో స్నేహం ఎంతసేపు? ఆకలేసినంతసేపు. ఆ విషయం తెలియని తన బిడ్డ ఇలా వాటి మధ్య తిరుగుతూ వాటిని నమ్ముతోంది కదా? అనే బాధ తల్లి జింకను మరింత కలవరపెడుతోంది.

పులి తనపై జింక పిల్లను పడుకోపెట్టుకుని నిద్రపుచ్చుతోంది. ఈ దృశ్యం ఒక్క తల్లినే కాదు అడవిలోని జంతువులందరికీ వింతగా మారింది. దాదాపుగా ఆ నోటా ఈ నోటా విని అడవిలోని జంతువులన్నీ అక్కడ చేరాయి. ఇక లాభం లేదని తోడేలు కూడా జింకను ముద్దు చేయసాగింది. అలాగే ఎలుగు బంటి, అడవి దున్న, నక్క వంటివన్నీ జింక వక్కనే చేరి ముద్దుగా చూసుకుంటున్నాయి. ఇలా ఒకదానికొకటి అక్కడ చేరి జింకను కాపాడుతున్నాయి. అంటే అడవిలోని జంతువులన్నీ దాదాపుగా జింకపిల్ల దగ్గర చేరాయన్న మాట.

విపరీతం ఏదయినా జరిగినప్పుడు పదిమందీ చర్చించుకునే వారు కొందరైతే, కొందరు ఆ విపరీతం ఎలా జరిగిందని ఆరా తీస్తారు. వింతయినా, విపరీతమైనా తమకే జరగాలని మరికొందరు చూస్తారు. అసలు ఆ విషయం వింతకాదని ఇంకొందరు ప్రచారం చేస్తారు. ఇలా మనుషుల్లోనే కాదు, జంతువుల్లో, పక్షుల్లో కూడా ఈ వైఖరి కనిపిస్తుంది. కాకుంటే మనుషుల్లో భాషవల్ల బయట పడుతుంది. మిగతా జాతుల్లో భాష లేకపోవడం వల్ల కనిపించవు. అందుకే మూగజీవాలంటే ప్రతి ఒక్కరూ ప్రేమ చూపుతారు. అవే తమ అభిప్రాయాన్ని చెప్పడం మొదలు పెట్టిందనుకోండి. ఇంకింతే.. మనుషులకు, జంతువులకు, పక్షులకు మధ్య ఈ ప్రేమ ఉండదు.

ఇదిలా పక్కన పెడితే.. అసలు ఈ వింత ఎలా ప్రారంభమైంది? అనేది ఎక్కడో ఒక చోట ప్రారంభమవ్వాలి కదా? అలాగే ఏనుగు దగ్గర ప్రారంభమైంది. ఏనుగు ఆలోచించడం మొదలు పెట్టింది. ఎలా సాధ్యం? దుర్మార్గులు ఒక్కసారిగా సాదు జంతువులుగా ఎలా మారాయి? అసలు ఎందుకు మారాయి? అసలేం జరిగింది? అనే ఆలోచనలో పడింది. కనుక ఇటీవలే జింకకు దగ్గరైన జంతువుల్ని పిలిచి ఆరా తీసింది. వాటన్నింటినుండి ఒకే సమాధానం. పులి, సింహమే ప్రేమగా ఉన్నప్పుడు మేమెందుకు ఉండకూడదు అనుకుని ప్రేమగా ఉన్నాం అని. మెల్లగా సింహం వద్దకు ఏనుగు వెళ్ళింది.

"ఏం గజరాజుల వారూ! ఇలా వేంచేసారు?'' నాటక ఫక్కీలో అడిగింది సింహం విదుల్చుకుంటూ

"ఏమీ లేదు మృగరాజా! ఊరికే ఇక్కడ వింతను చూసి పోదామని వచ్చాను" అంది తొందాన్ని అటు ఇటు ఊపుతూ..

''ఏమిటీ? ఇందులో వింతే ముంది? కలిసి ఉండటం కూడా వింతే నా?" అంది దర్పంగా మృగరాజు.

"అదే! అదే ఆ విషయమే నాకు బోధపడటం లేదు. మీరిరువురూ ఒక్క జింక పిల్లనే ముద్దుగా చూసుకుంటున్నారా? లేక ఈ అడవిలో జంతువులన్నింటినీ ప్రేమగా చూసుకుంటారా?" అడిగింది గజరాజు

"అదెలా కుదురుతుంది? మేము అందరిపై ఇంత ప్రేమను ఎలా చూపగలం? కుదరదు. కాకుంటే మా పులి వంశంలో ఎంతో పెద్దదయిన ఈ పులి ఆ జింకతో స్నేహంగా ఉండటంచూసి మేమూ ఆ జింకతోనే స్నేహంగా ఉన్నాం" అంది గర్వంగా మృగరాజు

"అయినా ఆ పులి మహారాజు ఎందుకు జింకను అంత ప్రేమగా చూసుకుంటున్నాడు? అనేది మీకేమయినా తెలుసా" ఆరా తీసింది గజరాజు..

"మాకు తెలియదు. తెలియవలసిన అవసరం లేదు. ఈ పులి అంటే మా తరతరాలకు ఎంతో గౌరవం ఉంది. అందుకే తాను చూపుతున్న ప్రేమను మేమూ చూపుతున్నాం. మమ్మల్ని చూసి మరికొన్ని జంతువులు జింకను ప్రేమగా చూసుకుంటున్నాయి. అంతే" అంది అటూ ఇటూ నడుస్తూ మృగరాజు...

''అంటే మీ పెద్దలు, మీ శ్రేయోభిలాషులు ఎవరిని ప్రేమగా చూస్తే వారిని మీరంతా కూడా ప్రేమగా చూస్తారా?'' మరో సందేహాన్ని వెలిబుచ్చింది గజరాజు.

"ముమ్మాటికీ గజరాజా! పెద్దలు మనకు బోధించేదే కదా నీతి. మంచివారు చూపేదే కదా నిజాయతీ" అంది నవ్వుతూ మృగరాజు.

ఆ మాటలు విన్న గజరాజు ఆశ్చర్యంగా అనుకుంది. ఎవరికైనా పెద్దల మార్గమే కదా మనకు ఆదర్శం. అనుకునేంతలో... ఏనుగుకు ఒక వింత కనిపించింది. ఆ వింతను ఒకింత దగ్గరగా పరిశీలించింది. నిజమే! తాను చూసింది నిజమే! అనుకుని దూరంగా జరిగింది గజరాజు. పులి దగ్గరకు వెళ్ళింది. సందేహం లేదు నిజమే. అనుకుని బయట పడింది. అప్పటికే ఎవరికీ పట్టని ఈ పట్టాభిషేకం ఈ జింక పిల్లకే ఎందుకు పట్టిందనే విషయం అర్థం కాక, చాలా జంతువులు తలమునకలవుతున్నాయి. గజరాజు సంభాషణ పూర్తికాగానే అన్నీ దగ్గరకు గుమిగూడాయి. వాటన్నింటినీ చూసి ..అందరినీ సమావేశపరిచింది. నా సాటి జంతువుల్లారా! మీరందరికీ నేనొక మాట చెప్పాలని అనుకుంటున్నాను. ఇప్పుడు నేను చెప్పబోయే మాట మీ అందరికీ ఆశ్చర్యం కలగచ్చు. మీలో కొందరికి ఉక్రోషం రావచ్చు. ఆవేశం రావచ్చు. ఇపుడు నేను చెప్పబోతున్న ఈ మాటను మీలోనే దాచుకుంటారని నేను భావిస్తాను ఏమంటారు?"

అన్నీ అలాగే అలాగే " అని తలలూపాయి.

''ఎందుకంటే మనలోని మంచయినా, చెడ్డయినా మన పూర్వీకుల నుంచి అలవడుతుంది అనే విషయం మనం ఇక్కడ చూస్తున్నాం. మొదటగా జింక పిల్లను తన పిల్లగా పులి భావిస్తోంది. కారణం పులి గుడ్డిది. ఆ విషయం ఎవరికీ తెలియకుండా పులి జాగ్రత్త పడుతోంది. తనకు కళ్ళు కనిపించడం లేదంటే అన్నింటికీ తాను లోకువ అయిపోతానని భావిస్తోంది. వయోభారం చేత పులికి కళ్ళు కనిపించడం లేదు.'' అంది గజరాజు నింపాదిగా.

"ఆ విషయం మరి సింహానికి చెప్పేద్దామా?'' అంది కోతి ఆత్రంగా..

"అదే.. ఆ తొందరపాటే వద్దు అంటున్నది. ఒకవోట మంచి పని జరుగుతుంటే అందరితోపాటు మనం కూడా కలిసిపోవాలి. వీలయినంత మంచిని మనం కూడా చేయాలి. అంతేకానీ అక్కడ విషయాన్ని రసాభాస చేసినంత మాత్రాన మనకు ఒరిగేదేమీ ఉండదు. ఒకరు మంచి చేస్తుంటే మరొకరు మంచి చేయాలని చూస్తారు. ఒకరు చెడు చేస్తుంటే మరొకరు కూడా చెడును అనుసరిస్తారు. కనుక ఇలాగే కలిసి వుండనీ.. ఏమంటావు జింక చెల్లీ" అంది గజరాజు జింక పిల్ల తల్లిని ఉద్దేశించి. ఆ మాట విన్న తల్లి జింక తన బిడ్డకు ఏలాంటి అపాయము జరగదు కదా?" అడిగింది బేలగా.

"అలాగని చెప్పలేము.. ఏదో ఒక సమయంలో నీ పిల్లను నీవు తీసుకుని వెళ్ళు. ఎందుకంటే చెడ్డతనం ఎలాగైతే ఎప్పటికీ నిలిచి పోదో అలాగే మంచితనం కూడా నిలిచి పోదు. ఎప్పటికైనా మన జాగ్రత్తలో మనం ఉండటం ఉత్తమం."కాకుంటే ఉన్నంత కాలం ఇలా మంచితనం ఇక్కడ కొన్నాళ్ళు కనిపించనీ.. ఏమంటావు? అంది గజరాజు తల్లి జింకతో...

పులికి, సింహానికి మధ్య ఆదమరచి నిద్రపోతున్న జింక పిల్లను చూసి తల్లి జింక భయంగానే ముందుకు నడిచింది

-శైలజామిత్ర
9290900879

నానీలు

చిగురించింది
పెదవి కొమ్మపై
నవ్వు పువ్వు
నీ స్నేహజలంతో!

సమీపించింది
సంతోష పరిమళం
స్నేహసమీరం
తాకగనే!

బాధ సగమైంది
సంతోషం
రెట్టింపైంది
స్నేహితురాలి సమక్షంలో!

మనసున వెలిసింది
ఆనంద హరివిల్లు
స్నేహపు
చిరుజల్లు కురిసి!

ప్రపంచమంతా
వెలివేసింది
భుజం తట్టింది
స్నేహితుని చేయి!

పదులకొద్దీ
బంధువులేందుకు?
నిక్కమైన
స్నేహితుడొక్కడుండగా!

పుస్తకంలో
నెమలికన్ను
పిల్లలు పెట్టింది
పాతికేళ్ల స్నేహం మరి!

-చంద్రకళ.దీకొండ
సెల్:9381361384

మనసులో మాట

ఇతర భాషలను
తర్జుమా చేసినట్లు
మనిషి
మనసులోని నూటలను
పసి గట్టగలిగితే
ఎంత బాగుంటుంది ?
అదే జరిగితే
లోకం అల్లకల్లోలమై పోదూ!

-యలమర్తి అనూరాధ
9247260206

సమన్వయం

(కథ)

"ఈ సోముగాడేంటి ఇంకా పత్తా లేదు?" సుమన్ లో చిరాకు.

" ఇది మనకు కొత్తా? వాడెప్పుడూ అనుకున్న సమయానికి పచ్చిన పాపాన పోడు. తప్పిపోయి ఎప్పుడైనా తొందరగా వస్తే,

లేట్ గా వచ్చిన వాళ్ల మీద ఎగురుతాడు." హేమంత్ లో అక్కసు.

"ఇలా మనలో మనం అనుకుంటే ఏం లాభం? ఓ సారి ఫోన్ చేసి చూడండి. ఎక్కడిదాకా వచ్చాడో అడగండి." విఠల్ గారిసలహా.

సుమన్, సోమేశ్‌కు ఫోన్ చేశాడు. అదే పనిగా ఎంగేజ్‌టోన్.. అలా పది నిమిషాలైంది.

"ఏ గర్ల్ ఫ్రెండ్ తోనో స్వీట్ నథింగ్స్ లో పడ్డట్టున్నాడు. ఇక మనం గిఫ్ట్ షాప్ కి బయలుదేరడం మంచిది. " హేమంత్ లో అసహనం.

"మన జి,యం. గారి కూతురు పెళ్లి రిసెప్షన్ కి వెళ్తూ, మనందరం కలిసి మంచి బహుమతి ఎంపిక చేద్దాం అనుకున్నాం

కదా? ఇప్పుడు మనమే తీసుకుంటే, ఆ సోముగాడు, తన వంతు డబ్బులు ఇవ్వడానికి పేచీ పెడతాడు.'' సుమన్ కిగతానుభవం జ్ఞప్తికి వచ్చింది.

అంతలో హేమంత్ ఫోన్ లో 'పడమటి సంధ్యారాగం'. చూస్తే సోమేశ్ నుండి ఫోన్.

"ఏరా ఎక్కడున్నావ్? అరగంట నుండి మేమంతా నీ కొరకు వేచి ఉన్నాం."

"ఇక్కడ నేనూ అర గంట నుండి పడిగాపులు గాస్తున్నాను."

"ఎక్కడ?"

"మనం అనుకున్న అంధేరీ స్టేషన్ వెస్ట్ లో 'మాక్ డొనాల్డ్' ఔట్లెట్ దగ్గర."

"మేమూ అక్కడే ఉన్నాం, నీ జాడెక్కడా లేదే?"

"మాకీ పక్కనే ఉన్న బస్టాండ్ దగ్గర, నేవీ బ్లూ కలర్ సఫారీలో ఉన్నాను."

"ఇక్కడ బస్టాండ్ లేదే?"

"మాకి కి కుడిపక్కన ఉన్న రోడ్ లో ఇంత పెద్ద బస్టాండ్ మీకు కనిపించడం లేదా? అక్కడే నేనున్నాను'' సోమేశ్ దబాయింపు.

స్పీకర్ ఫోన్ లో ఆ సంభాషణ వింటున్న విఠల్ గారు " అదిగో రోడ్ కి ఆ వైపు 'మాక్ డొనాల్డ్' పార్సెల్ కౌంటరుంది. దానికి

ఇవతలివైపు బస్టాండుంది. అక్కడే ఉన్నాడు మన మహానుబావుడు."

అలస్యానికి కారణమైన సోమేశ్ పై విరుచుకు పడ్డారు మిత్రులంతా. అక్కడ రద్దీ ఎక్కువ ఉండడం మూలాన, గొడవ పెంచడం ఇష్టం లేక, కిమ్మనలేదు సోమేశ్. అతని కళ్లు మాత్రం రోషంతో ఎర్రబడ్డాయి.

అనుకున్న సమయంకంటే ఓ గంట ఆలస్యంగా ఆ మిత్రబృందం, తమ గమ్యం చేరారు.

ఓ బహుళజాతి సంస్థ జనరల్ మేనేజర్ కూతురి పెళ్లి రిసెప్షనా మజాకా? ఓ జింఖానా ఆవరణలో పేద్ద షామియానా వేసి, ఆప్రాంతాన్నంతా అట్టహాసంగా అలంకరించారు. మంద్ర సంగీతం ఆహుతులను ఆహ్లాదపరుస్తోంది.

సలాడ్స్, స్టార్టర్స్, చాట్, దోసె, చైనీస్, థాయ్, పంజాబీ, మొగలాయ్ మొదలగు పదార్థాలు, ఆరెంజ్, పైనాపిల్, మామిడి,బత్తాయి, అరటి, సపోటా పండ్ల రసాలు ఆహుతులను ఏవి ముందు, తిందాం? ఏవి తర్వాత ఆరగిద్దాం? అనే మీమాంసలో తికమక పెడుతున్నాయి. దాదాపు అరవై అహార కౌంటలున్నా, ప్రతిచోటా, జనాలు క్యూ కట్టారు.

ముందుగా తమకు నచ్చిన పండ్లరసం తాగి, స్టార్టర్ల ప్లేట్లతో ఓ టేబుల్ చుట్టూ తిష్ట వేశారు, విఠల్ ప్రభృతులు. స్టేజిపై వధూవరుల ఫొటో సెషన్ జరుగుతోంది. వారిని కలిసి, ఆశీర్వదించడానికి జనాలు క్యూ కట్టారు. రద్దీ తగ్గడానికి ఓ గంట్లైనా పడుతుందనిపించి, మిత్రులు పిచ్చాపాటీలో పడ్డారు.

" మీరు నా మీద ఎగిరారు కాని, మనం ఆలస్యంగా వచ్చిందే నయమైంది. లేకపోతే మన సమయం ఇంకా వృధా అయ్యేది."

సోమేశ్ తనను తాను సమర్థించుకున్నాడు.

"అలా ఏం కాదు. మనం గాని తొందరగా వచ్చినట్లైతే, అప్పుడు ఇంత రష్ ఉండేది కాదు, మనం వెంటనే వధూవరులనుకలిసి శుభా

ముంబయి శివార్లలోని బోరీవలి తూర్పున సంజయ్ గాంధీ నాషనల్ పార్క్ దగ్గర్లో ఉన్న 'కన్హేరీ గుహల'నే మన తెలుగువారు, ఉత్తరాదివారు, 'పంచపాండవుల గుట్ట' అని భావిస్తారు.

కాంక్షలు చెప్పే వీలయ్యేది. " సుమన్ కౌంటరిచ్చాడు.

''ఐన ఆలస్యం ఎలాగూ అయింది. ఎప్పుడోగాని మనందరికి ఇలా ఒక చోట కలిసే అవకాశం రాదు. మేనేజ్ మెంట్ గురువువిఠల్ గారి నుండి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. మన ఇవాళ్లి సమాచార లోపం, అదే కమ్యూనికేషన్ గ్యాప్, అలాగే సమన్వయం అంటే కోఆర్డినేషన్ గురించి వారేమంటారో తెలుసుకోవాలనుంది." హేమంత్ లో సమయాన్ని సద్వినియోగ పరచుకునే ఆలోచన. ఔనౌనని సుమన్, సోమేశ్ వంత పాడారు. విఠల్ గారు గొంతు సవరించుకుని మొదలు పెట్టారు.

" సమాచార, సమన్వయ లోపం మన జీవితాల్లో గాని, ఆఫీసుల్లో గాని ఎన్నో అనర్థాలకు, అపోహాలకు, అపార్థాలకు, ఆపదలకు దారి తీస్తుంది. మన జయాపజ యాల్లో ఈ రెండు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఒకరొకరి మధ్య సరిఐన అవగాహనతో, సమన్వయంతో ముందుకు సాగితే జీవితంలో గాని, కార్యాలయంలో గాని వెనుకంజ అనేదుండదు. అందరూ ఒకే త్రాటిపై నడిస్తే ప్రగతిపథాన పయనించగలం. ఇందాక మనం 'మాక్ డొనాల్డ్' దగ్గర కలుసుకుందామనుకున్నప్పుడు, అది ఏ వైపున ఉన్న మాకీ ఔట్ లెట్టో స్పష్టీకరిస్తే, మన సమయం వృధా అయ్యేది కాదు. ఈ సందర్భంలో నా బాల్యంలో జరిగిన సంఘటన జ్ఞప్తికి వస్తోంది.

అది జరిగి దాదాపు నలభై ఏళ్లవుతోంది. అప్పుడు నాకు ఏడెనిమిది ఏళ్లుంటాయేమో? మా నడిపి చెల్లి పుట్టు వెంట్రుకలు తీయడానికని మా ఇలవేల్పైన ధర్మపురి నర్సింహస్వామి సాన్నిధ్యానికి వెళ్లాము. కోవేల ఆవరణలో మా నడిపి చెల్లి పుట్టు వెంట్రుకలు తీసి, స్నానానికని గోదావరి నదీ తీరానికి వెళ్లాం. అక్కడ విపరీతమైన రద్దీ ఉండింది. ఆ రద్దీలో నా చేయి పట్టుకున్న మా బాబాయ్ నుండి విడివడ్డాను. అది గమనించని ఆయన ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముందుకు పోయాడు. నేను ఆ జనంతో పాటు ఏ వైపు వెళ్లానో తెలీదు. కాసేపైంతర్వాత చూస్తే, మా వాళ్లెవరూ కనిపించలేదు. నేను ఏడుపందుకున్నాను.

అక్కడ మా వాళ్లు, 'కిషన్ ఎక్కడ?' అని అడిగితే బిక్క మొహం వేశాడు బాబాయ్.

" సరే! మీరు విఠల్ కదా? కిషన్ ఎవరు?" హేమంత్ లో సందేహం. "నా పేరు విఠల్ కిషన్. మా ఇంట్లో అందరూ 'కిషన్' అనే పిలుస్తారు. ఆ, మా బాబాయి కూడా అంత పెద్ద వాడు కాదప్పుడు. కాకపోతే నా కంటే ఏడేళ్లు పెద్ద. అంత బాధ్యత తెలిసినవాడు కాడు. చుట్టు ప్రక్కల సరంబంలో నేను తనతో ఉన్న విషయమే మరిచిపోయారాయన.

అటు మా వాళ్లు 'కిషన్, కిషన్' అను అరుస్తూ నలుగురు నాలుగు వైపులా వెళ్లి వెతక సాగారు. ఇటు నేను 'అమ్మా, అమ్మా' అని ఏడుస్తూ తిరుగుతున్నాను. యాత్రికులు ఎవరి పనుల్లో వాళ్లున్నారు. నన్ను పట్టించుకున్న వారే లేరు. దాదాపు మూడు గంటల వెతుకులాట తర్వాత, కొందరు పరోపకారి పాపన్నల చలవతో నేను మా వాళ్లను కలుసుకోగలిగాను. ఈ విషయమై నాకప్పుడు అంత అవగాహన లేదు కానీ, కాస్త పెద్దైంతర్వాత మా వాళ్లు చెబితే ఎంత పెద్ద గండంనుంచి బయటపడ్డానో

అర్థమైంది. ఆ మూడు గంటలూ నేనూ, మావాళ్లూ పడ్డ యాతన వర్ణనాతీతం. ఏదో ఆ ధర్మపురి నరసింహ స్వామి దయవల్ల ఇప్పుడు మీతో ఇలా మాట్లాడుతున్నాను గానీ, ఆ సంఘటన జ్ఞప్తికి వస్తే ఇప్పటికీ నా ఒళ్లు జలదరిస్తుంది. సమన్వయ లోపం వల్ల ఎంత అనర్థం జరిగిందో చూశారు గదా? కుటుంబ సభ్యులు కలిసి ఎక్కడికైనా వెళ్లినపుడు, పిల్లల, మూటల బాధ్యత ఎవరెవరు తీసుకోవాలో ముందే మాట్లాడుకుంటే, మూటలు మిస్సవడం గాని, పిల్లలు తప్పిపోవడంగాని ఉండదు." ముగించారు విఠల్ కిషన్ గారు.

"విఠల్ గారూ మీ అనుభవంతో మా కళు తెరిపించారు." ముక్తకంఠంతో అన్నారందరూ.

"మీరు చెబుతుంటే నా సమన్వయ లోపంతో, నేను తప్పిపోయిన ఉదంతం గుర్తుకొస్తుంది." సుమన్ మొదలుపెట్టాడు.

ముంబయి శివార్లలోని బోరీవలి తూర్పున సంజయ్ గాంధీ నాషనల్ పార్క్ దగ్గర్లో ఉన్న 'కన్హేరీ గుహల'నే మన తెలుగువారు, ఉత్తరాదివారు, 'పంచపాండవుల గుట్ట' అని భావిస్తారు. మహాశివరాత్రి నాడు అక్కడ జరిగే తిరుణాలకు కొన్నివేల మంది వెళ్తారు. ఇప్పుడు నాకు అవి బౌద్ధ ఆరామాలని తెలుసు కానీ, అప్పుడు అందరిలా నేనూ అది 'పంచపాండవుల గుట్ట' అనే నమ్మాను. నా కప్పుడు పదేళ్లుంటాయేమో? ఆ రోజు మహాశివరాత్రి. . అమ్మ, చెల్లి, పండగకని మా అమ్మమ్మ గారింటికి వెళ్లారు. ఏదో పనిమీద మా నాన్న గారు బోరీవలి పోవాల్సి ఉండింది. 'పంచపాండవుల గుట్ట' చూస్తానని మా నాన్నతో పేచీ పెట్టాను. 'సరే' అని మా నాన్న నన్ను తనతో రమ్మన్నారు. మేము లోయర్ పరేల్ స్టేషన్ చేరుకున్నాం.నన్ను ప్లాట్ ఫాం పై ఉండమని చెప్పి, తనకు పాసున్నా, నా కొ

కుటుంబం.. ఓ కంఠ హారం!

ప్రప్రథమంగా పెళ్లి బంధంతో రెండు పలకల విత్తనమై నాటుకొని ఒక నిర్దిష్ట వ్యవస్థగా మొలకెత్తి కాలక్రమేణా మహా వృక్షంగా వేళ్లూనుకొని కొమ్మలతో అలరారుతూ, పూస్తూ, కాస్తూ రూపు దిద్దుకునేదే కుటుంబం. ఆలుమగలు తల్లిదండ్రులుగా మారిన దశ నుండి మొదలైన ప్రతి కుటుంబం, పిల్లలతో, పిల్లల పిల్లలతో తర తరాలుగా విశాల పరివారంగా విస్తరిస్తూనే ఉంటుంది. పెళ్లి బంధంతో మొదలవుతుంది మొదటి తరం. ప్రథమ రక్త సంబంధీకులుగా తోబుట్టువులది కుటుంబంలో రెండవ తరం. ఆ తరువాత తరువాత వచ్చేవే తర తరాల పరంపరలు. కుటుంబమంటే తర తరాల మానవ సంపద (హ్యూమన్ ట్రెజర్). రక్తంతో రచించిన సాంస్కృతిక చిత్రపటం. పురాణాల ప్రకారం ఏడు తరాలే కుటుంబానికి ప్రామాణికం.

కుటుంబం అంటే ఉల్లి పొరలాంటి ముసుగు కాదు. ప్రతి పిల్ల గాలికి ఊగులాడే కొమ్మ కాదు, పెనుగాలికైనా తొణకని కాండం లాంటిది కుటుంబం. రాతి కోటలా ఘనమైనది, స్థిరమైనది. బాహ్య దృష్టికి కఠినంగా అనిపించినా అదొక ద్రవించే మమతల మూట, మనసులు పెనవేసుకొన్న ముడుల గోళం. గుడిని మించిన గుడి. అంతరంగాల పార్లమెంటు. ఆత్మీయతలు పోతపోసిన వెన్నముద్ద. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. ఘనమైన ఏకశిలా సముదాయం. మానవజాతికి ప్రకృతి ప్రసాదించిన వరం. సౌరకుటుంబం లాంటి సమాజంలో ఒక్కో కుటుంబం ఓ ప్రత్యేక సాంస్కృతిక గ్రహం. సమాజ సక్రమ నడవడికి దోహదపడే అతి ముఖ్యమైన మానవీయ సంస్థ.

కుటుంబం లోహ పంజరం కాదు, అందులో ఉన్న వారిది 'గాజు బతుకు' కాదు! కుటుంబం అన్నాక కొన్ని నియమాలు, కట్టుదిట్టాలు సహజం. కట్టుదిట్టాలంటే కుటుంబ రాజ్యాంగం కాదు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తలపెట్టిన ఏ కార్యక్రమమైనా అన్యాయంగానో, ప్రమాదకరంగానో, సంస్కృతికి వ్యతిరేకంగానో ఉంటే అలాంటి వాటిని వారించడానికో, అడ్డుకోవడానికో ఏర్పరచుకున్న పద్ధతులు, అవలంబించాల్సిన నియమాలు. అమానుషమైనవీ కావు. స్వేచ్ఛకు, హక్కులకు మరియు వ్యక్తిగత ఆనందానికి అవరోధమైనవీ కావు. కుటుంబంలో జరిగే కొన్ని దురదృష్ట సంఘటనలు లోలోపల పరిష్కరించుకునే వరకు బయటకు పొక్కనీయకుండా జాగ్రత్తలు తీసుకోవడమూ ఓ నియమమే. ఆయా నిబంధనల ఉల్లంఘనలు లేనిది గొప్ప కుటుంబం అనిపించుకుంటుంది. అలాగని సభ్యులెవరు ఆత్మన్యూనతకు లోనై అంతర్ముఖులుగా మెదలాలని కాదు, కుటుంబ గౌరవ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడి మీద ఉండాలనే నిర్దేశం. కష్ట కాలంలో కుటుంబమే శ్రీరామ రక్ష!

బాల్యం, కౌమారం అనేవి మనిషికి చాలా ముఖ్యమైన దశలు. ఈ దశలలో అనుభవ రాహిత్యం వలన మంచి, చెడులకు తేడా తెలియడం కష్టం. తల్లిదండ్రులు పిల్లలకు యజమానులు కారు. ఈ లోకాన్ని సరిగా అర్థం చేయించడంలో వారు మార్గదర్శకులు మాత్రమే. అయినా కుటుంబ పెద్దలుగా సమయానుకూలంగా వారిచ్చే సూచనలు, సలహాలు ఎదిగే వారి భవిష్యత్తు పరంగా మంచిని కోరేవే. ఆ దిశలో వారి పాత్ర వెల కట్టరానిది. పిల్లల తరం ఎంత అధునాతనమైనా పెద్దల అనుభవం తోడైతే అనుకొన్నవి సాధించడం సులభతరం కావచ్చు. అనుభవానికి మించిన ప్రత్యామ్నాయం లేదు!

మంచికైనా, చెడుకైనా ప్రతి మనిషి జీవితంలో కుటుంబ సంబంధాల ప్రభావం చాలా ఉంటుంది. ప్రతి వ్యక్తి యొక్క భవిష్యత్తు రూపు రేఖలను శాసించే శక్తి కుటుంబానికి ఉంటుంది. ఆరోగ్యకరమైన బంధాలు మనిషి జీవితాన్ని ఎన్నో మంచి మలుపులు తిప్పొచ్చు. ఒత్తిళ్లు లేని ప్రయాణమే సునాయాసమైన విజయాలకు దారి వేస్తుంది. మంచి కుటుంబమే (ఇవ్వగలదు) ప్రపంచంలోకెల్లా అత్యంత బలమైన మద్దతు ఏ మనిషికైనా. తన భవిష్యత్తులో సృష్టించబోయే చరిత్రకు కుటుంబమే ప్రధాన కారణం కావచ్చు. కుటుంబం అందించే మద్దతు ఎంత స్థిరమైనదైతే అన్ని అద్భుతాలు చేయగలడు మనిషి. కుటుంబమే ముఖ్యం కాదు.. అదే సర్వస్వం!

ఈ రోజుల్లో పెళ్లైన పిదప అటు పుట్టినిల్లు కాదు, ఇటు మెట్టినిల్లు కాదు... ఇప్పుడంతా 'పెట్టినిల్లు'! ఉమ్మడి కుంపటి గతకాల స్మృతి. ఇప్పుడు కుటుంబం, ఉమ్మడి కుటుంబంగా ఉనికిని కోల్పోయింది. పెళ్లైన తరువాత పండగలకూ, పబ్బాలకూ చుట్టపు చూపులాగానే కలవడం. పల్లె విడిచి పట్టణానికి వెళ్లడమే కాదు, స్వదేశం విడిచి విదేశాలలో కాపురం పెట్టి ప్రపంచం నలుమూలల స్థిరపడడం సామాన్యమై పోయిన రోజులివి. పాపం... ఇప్పుడు తిరగాల్సింది వృద్ధ దంపతులైన తల్లిదండ్రులే. ఎప్పుడైనా స్వదేశానికి పిల్లలొచ్చినా, యాత్రికుల్లాగానే. రోజులు మారాయి! అయినా కుటుంబమంటే ఒకే కప్పు కింద నివసించే వ్యవస్థ కాదు.

బంధాలు - అనుబంధాలు:

పరిపూర్ణ బంధం అంటే భేదాభిప్రాయాలకు, కోప తాపాలకు తావులేనిదని కాదు, ఎంత తొందరగా వాటిని పరిష్కరించుకొని మామూలు స్థితిని నెలకొల్పగలమని. అంతా సవ్యంగా ఉన్నప్పుడు ఒకరికొకరు పలకరించుకోకపోయినా, ఎవరైనా బాధలో ఉన్నప్పుడు మాత్రం పలకరింపులు అత్యవసరం. ముక్తసరిగా కాదు మనస్సు ద్రవించే పలకరింపులు కావాలి. రక్త సంబంధం ఉంటే సరిపోదు, అవసరం ఉన్నప్పుడు తగిన ఆసరా ఇస్తూ 'నేనున్నాను' అనే భావన కలిగించడం కావాలి. అప్పుడే బంధానికి విలువ. కుటుంబ సభ్యులు తీగకు వేళ్లాడే కాయల్లాంటి వారు. ఏ కాయను లాగినా తీగ మొత్తం కదలినట్టు కుటుంబంలో ఎవరికి బాధ కలిగినా కుటుంబ మంతా విలవిలలాడుతుంది.

కుటుంబ సభ్యుల నడుమ బంధాలు పక్క పక్కనున్న పంట చేల నడుమ ఉన్న గట్టు లాంటివి. ఒక చేనులో పురుగు పడితే పక్క చేనులోకి రాకుండా ఏ గట్టూ ఆపలేదు. బంధాలు కూడా అంతే.. ప్రతి సభ్యుడి శ్రేయస్సే మొత్తం కుటుంబ శ్రేయస్సు. సంబంధాలు సామరస్యంగా, శాశ్వతంగా కొనసాగడానికి చిన్నా పెద్ద తేడా లేకుండా అవసరమైతే అందరి సభ్యులనుండి కొన్ని త్యాగాలు, వారి నడతలో సమయానుకూల సవరణలు అవసరం. ఐదు వేళ్లు ఒకే చేతివైనా అన్నీ సమానంగా ఉండవు. అలాగని ఏ వేలును తక్కువ అంచనా వేయలేం, దేని పాత్ర దానిదే. ఏ ఒక్కటి లోపించినా, కాస్త అవిటిదైనా లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అలాగే కుటుంబ సభ్యులు. ఇది ప్రకృతి సిద్ధాంతం. అందరూ కలిసి కట్టుగా మనగలిగితేనే నిండు కుటుంబం. అభిమానం (ప్రేమ), అహంకారం, ఒకే చెట్టు కొమ్మల్లా, ఒకే మనస్సు గుణాలు. ఈ రెండింటి మధ్య ఎంతో అంతరం.. ఒకటి త్యాగాన్ని కోరుకుంటే, రెండోది క్షమాపణను కోరుకుంటుంది. కుటుంబ సభ్యుల్లో ఇలాంటి మిశ్రమ గుణాలు ఉండవచ్చు. కానీ అహంకారాన్ని జయించగలిగేది అభిమానం ఒక్కటేనని గమనించాలి.

> "తల్లిదండ్రులు పిల్లలకు యజమానులు కారు. ఈ లోకాన్ని సరిగా అర్థం చేయించడంలో వారు మార్గదర్శకులు మాత్రమే. అయినా కుటుంబ పెద్దలుగా సమయానుకూలంగా వారిచ్చే సూచనలు, సలహాలు ఎదిగే వారి భవిష్యత్తు పరంగా మంచినీ కోరేవే"

విభేదాలు సహజం:

కుటుంబం బలమైన భావోద్వేగాలకు నిలయం. కుటుంబ సభ్యుల నడుమ విభేదాలు అతి సామాన్యం ఎప్పుడూ కలిసే ఉంటారు కనుక. ఎక్కడైతే లోతైన బంధం ఉంటుందో అక్కడే రాపిడి ఎక్కువ ఉంటుంది. సంబంధం లేని వారి నడుమ విభేదాలకు తావుండదు. అడపాదడపా ఘర్షణలు, విభేదాలు తలెత్తినా, వాటిని సత్వరం పరిష్కరించడంలో అనుభవపూర్వకమైన, ఆరోగ్యకరమైన మెళకువల్ని ప్రదర్శించాలి. వర్షం సూచన రాగానే గొడుగు విప్పాలి. అన్నీ ఆదర్శ కుటుంబాలే పగుళ్లు బయటకు పొక్కనంత వరకు! రక్త సంబంధాల్లో భావావేశాలు మామూలే. ఎవరినీ నిందించలేం. అందరి మనస్తత్వాలు ఒకేలా ఉండవు. పొరపొచ్చాలు సహజం. అప్పుడప్పుడు అనూహ్య పరిస్థితులు తటస్థించవచ్చు ప్రత్యేకించి ఎవరి ప్రమేయం లేకుండా.

సుడులు తిరుగుతూ ఉధృతంగా ప్రవహించే నీటిలో ఏ రాయి వేసినా ఎక్కువ మార్పు కనిపించదు. నిశ్చలమైన నీటి కొలనులో ఏ చిన్న రాయి వేసినా అల(జడు)లు సుస్పష్టం. కలిసిమెలిసి ఉన్నవారిపైననే కన్ను కుట్టడం సహజం. పటిష్టంగా ఉన్న బంధాలకు తప్పదు అప్పుడప్పుడు పగుళ్ల ప్రహసనం. బయట వారు ప్రేరేపిస్తే కొందరు కుటుంబ సభ్యులే ఎప్పుడూ ఊహించని ఏదో ఓ అంతర్ నాటకానికి కుటుంబమే వేదికగా తెర తీయవచ్చు. మందుకన్నా ఎక్కువ వైద్యుడి మాటలు రోగిపై ప్రభావం చూపినట్లు, సమస్య ఎంత గంభీరమైనా అందులో చిక్కుకున్న సభ్యుడికి ఉపశమనాన్ని చేకూర్చే సాంత్వన ముఖ్యం. గెలిచినప్పుడు ప్రశంస ఎంత ముఖ్యమో ఓడినప్పుడు ఓదార్పు అంతే అవసరం. చిన్న చిన్న విజయాలకు సంబరాలు చేసుకోవడం కూడా అవసరం. 'నేను ఈ కుటుంబానికి చెందిన వాణ్ణి!' అనే అభిప్రాయం ప్రతి ఒక్కరి మనసులో నాటుకోవడం చాలా ముఖ్యం.

ప్రతి కుటుంబ సంగీతంలో శృతి సరి చేయాల్సిన కొన్ని కూనిరాగాలు:

తోబుట్టువుల నడుమ అసూయా ద్వేషాల రగడలే కాకుండా, వ్యక్తిత్వాల్లో తేడాల వలన కొన్ని కుటుంబ నిర్ణయాల్లో ఏకాభిప్రాయం కుదరక అప్పుడప్పుడు తల్లిదండ్రులతోనూ ఏకీభవించక పోవడం సర్వ సామాన్యం.

పిల్లల పెంపకంలో.. గారాబం ఎక్కువైతే గార్దభ లక్షణాలు, మోతాదుకు మించిన క్రమశిక్షణతో పౌల్ట్రీ కోళ్ల లక్షణాలు అలవడినట్లు, వారి వ్యక్తిత్వాలపై ప్రతిబింబించే అపాయం పొంచి ఉంది. సితార (వీణ) తంత్రులను బిగించినప్పుడు పాటించే మెలకువలలా కాస్త తులనాత్మకంగా వ్యవహరించడం శ్రేయస్కరం.

ప్రతి చిన్న విషయంలో కల్పించుకోవడం, ఎక్కువ ఆశించడం, సరిపడే స్వాతంత్ర్యం ఇవ్వకపోవడం.. వారి వ్యక్తిత్వాల ఎదుగుదలకు అవరోధాలు.

ఆర్థిక, ఉద్యోగ సమస్యలు, వియ్యానికి సంబంధించిన సమస్యలు.

కుటుంబానిది రక్త సంకల్పం

నిప్పులాంటి సంస్కృతితో అలరారే కుటుంబంలో ఆప్యాయానురాగాలు జ్వాలలా ఉప్పొంగుతాయి. అందరు అన్యోన్యంగా మసలుకుంటూ, స్వల్ప విభేదాలకు అతిగా స్పందించక, వదంతుల విష వాయువులను ఆస్వాదించక, సమిష్టిగా ముందుకెళుతూ సజావుగా సాగుతున్న వారి సంబంధాల్లో తలదూర్చే సాహసం ఎవరూ చేయరు. బలంలో, ఐక్యమత్యంలో సైన్యం లాంటిది కుటుంబం. మొసళ్లున్న మడుగులో నీరు తాగడానికి సింహమైనా జడవాల్సిందే! స్థాన బలమే మడుగు సిద్ధాంతం. కుటుంబానిది రక్త సంకల్పం.. కలుషితం సహించలేని మనోబలం. మంద బలానికి మహా మారుపేరు కుటుంబం!

ఒక కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలన్నా, ఆప్త మిత్రులను విడదీయాలన్నా, భేదమే మహా అస్త్రం. 'విభజించి పాలించు!' ఎవరో నేర్పించాల్సిన సూత్రం కాదిది. తోడేలు గుణంలా మనిషి మస్తిష్కంలోనే దాగి ఉన్న వికారం. ఆ మనిషి బలహీనతలే శత్రువుకు బలమైన టార్గెట్లు. అవి ఎంత సహజమైనా, అంత సులభంగా బహిర్గతం కాకుండా జాగ్రత్తపడడం కుటుంబంలోని వారందరి సహకారం అవశ్యం. తాడు బలమే ముడి బలం! మనుషుల నడుమ బంధం వారి మనోబలాన్ని బట్టి.

కుటుంబాలు పటిష్టంగా ఉంటే సమాజం బాగుంటుంది. అందుకే పెకలించాల్సింది కుటుంబ వ్యవస్థను కాదు, సమాజానికి శనిలా దాపురించిన కులమత వ్యవస్థలను. సమూలంగా నిర్మూలించాల్సిందే మానవ సమాజాన్ని పట్టి పీడిస్తున్న రకరకాల అనారోగ్య విభజనల్ని, రాజకీయ రంగులు పులుముకొని విజృంభిస్తున్న వ్యవస్థీకృత చీలికల్ని. తడి తగిలితే ఇనుముకు తుప్పు పట్టినట్లు, రాజకీయం చొరబడితే తోడబుట్టిన వారి నడుమ కూడా వైరం నిప్పులా రాజుకుంటుంది. అందుకే పటిష్ట పరచాల్సింది సమాజ శ్రేయస్సుకు దోహదపడే కుటుంబ సంబంధాల్ని. ఎందుకంటే సమాజమనే ఉద్యానవనంలో ప్రతి కుటుంబం ఒక ప్రత్యేకమైన వృక్షమే కనుక.

కుటుంబమే స్వర్గం.. నరకం!

మనిషి తన చుట్టూ సృష్టించుకున్న స్వంత సముదాయం కుటుంబం. అదే స్వర్గం.. అదే నరకం. మనిషి భావోద్వేగాలతో అనుసరించే సంబంధాలను, చేసే క్రియలను బట్టి భూమిపై కుటుంబ రూపంలో ప్రతిష్ఠించుకున్న లోకాలే స్వర్గ-నరకాలు. పురాణాల ప్రకారం మనిషి ఒంటరి వాడు కాదు. స్వర్గ-నరకాలు ఊర్ధ్వ లోకాలూ కాదు, ఊహా లోకాలూ కాదు. మనిషి మరో మనిషితో నిజ జీవితంలో అల్లుకునే బంధాల బుట్టలు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒకరి ఆలోచనలు ఇంకొకరితో పంచుకుంటూ, బావ వ్యక్తీకరణకు అవకాశం కల్పిస్తూ, సాన్నిహిత్యంతో కూడిన ఆప్యాయతతో సాధకబాధకాలు పంచుకుంటూ, అన్నిటి కన్నా కుటుంబమే ముందు అనే బాధ్యతతో కూడిన నిబద్ధత, అంకిత మనస్తత్వంతో ఒకరికొకరు మద్దతుగా, తోడుగా నిలుస్తూ, తప్పొప్పులు, బలాలు, బలహీనతలు ఆంతరంగికంగా బేరీజు వేసుకొని కలిసి కట్టుగా పరిష్కరించుకుంటూ, కుటుంబ పరంగా నిర్ణయించుకున్న కొన్ని హద్దులు, పరిమితులను గౌరవించుకుంటూ నడుచుకోవడం... ఆదర్శ కుటుంబానికి ఉండాల్సిన కొన్ని ముఖ్య లక్షణాలు. కానీ కుటుంబం మనుగడలో లెక్కకు మించిన పదనిసలు. సంబరాలకు తోడు, ఊహించని రీతిలో ఒత్తిడులు. ఆదర్శ కుటుంబమనేది మిథ్య.. అది నిజానికి బహుదూరం. సమస్యలు సర్వ సాధారణం. సందర్భాలు అనేకం.. పెళ్లిళ్లు, పేరంటాలు కావచ్చు, పండగలు, పబ్బాలు కావచ్చు. సమస్యలుంటాయి.. చిన్నవైనా, పెద్దవైనా! అవి కుటుంబంలోని సభ్యులవల్లనే. అప్పుడప్పుడు బయటి వారి ప్రమేయంతో కూడా.

ఒకే గర్భాన్ని పంచుకొని పుట్టిన అన్నదమ్ములైనా, అక్కాచెల్లెళ్లైనా ఒకే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని లేదు. అప్పుడప్పుడు స్వార్థం ముందు రక్తసంబంధం ఓడిపోతుంది! అందుకు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదలలో తలెత్తే అసమానతలు కారణం కావచ్చు. జీవుల్లో, నిర్జీవాల్లో సమానత మిథ్య. అసమానత ప్రకృతి అనుసరించే సూత్రం. ఇందుకు తోబుట్టువులు అతీతం కాదు. ఎవరి వ్యక్తిత్వాన్ని వారు నిర్మించుకోవాలి. అందుకు వారు ఎన్నుకున్న మార్గాన్ని బట్టి వారి ఆర్థిక, సామాజిక అంతస్తులు ఏర్పడ్తాయి. ఎక్కువ తక్కువలు ఉంటాయని అంగీకరించాల్సిందే. ఇది అర్థం చేసుకోకుంటే వాళ్ల మధ్య లేనిపోని అపార్థాలు తలెత్తవచ్చు. కుటుంబంలో జరిగే చాలా అనర్థాలకు ఇదే ప్రధాన కారణం. చేతులు కాలాకా.. అన్నట్లుగా ఇలాంటివి చాలా ఆలస్యంగా బోధపడతాయి. విభేదాలతో విడిపోయి తిరిగి కలిసిన బంధాలు మరింత పటిష్టంగా ఉంటాయంటారు. ఇలాంటివే ప్రతి కుటుంబంలో ఉండే రామాయణ, భారతాలు! అందుకే అంటారు.. కుటుంబమే ఓ చిన్న ప్రపంచమని. అనుకున్నవే కాక అనుకోనివెన్నో జరిగే ప్రపంచం.

ఒక మొక్క వృక్షంగా ఎదగాలంటే గాలి, వాన, ఎండ లాంటి ఎన్నో కఠిన పరిస్థితులను తట్టుకుంటేనే సాధ్యం. అలాంటివే కుటుంబం ఎదుర్కొనే గడ్డు పరిస్థితులు. బంధాలను ప్రభావితం చేసేవి కూడా. నిలకడగా ఉన్న నీటిలో ఈదడం సులభం. ఏ కుటుంబమైనా ఎంతటి గడ్డు పరిస్థితులనైనా అధిగమిస్తూ తనదైన శైలిలో కాలం రెక్కలమీద పయనించాల్సిందే. అది ఎల్లకాలం ముళ్లబాటా కాదు, పూల బాటా కాదు. లోయలు దాటాలి, కొండలెక్కాలి.. ప్రణాళికా బద్ధమైన సర్కస్ విన్యాసాలలా కాదు. పడుతూ, లేస్తూ అప్రమేయంగా సమాజ పట్టాల మీద నిలదొక్కుకొని సాగే మానవ శకటం కుటుంబం. పట్టాలు దిగిన కుటుంబానికి అస్తిత్వం శూన్యం.

ప్రపంచమంతా ఎదురు తిరిగినా కుటుంబమంతా నీ వెనుకే. నీ ప్రతి నిర్ణయాన్ని సమర్థిస్తూ నీ అభివృద్ధిలో పాత్రధారులవుతారు కుటుంబ సభ్యులు. నిర్ణయాలు అందరు కలిసి తీసుకుంటే పేచీలు ఉండవు. కనీసం రోజుకొకసారైనా కలిసి భోంచేయాలి. అభిప్రాయాలను పంచుకోవాలి. షరతులు లేని ప్రేమను, ఆప్యాయతను ప్రదర్శించాలి. పెద్దవారు చిన్నవాళ్లకు ఆదర్శంగా నిలవాలి. విలువలు పాటించడంలో ఒకరితో ఒకరు పోటీ పడాలి. సంకట స్థితి ఎదురైనప్పుడు ఒకే జట్టుగా ఐక్యత ప్రదర్శించాలి. ఎవరో ఒకరి వలన సమస్య ఉంటే.. ఆచితూచి మెలగాలి. చేయి దాటే పరిస్థితి ఎదురైతే నిశ్శబ్దం మన మంత్రం, మన గౌరవం మనమే కాపాడుకోవాలి. కాలమే దానికి పరిష్కారం.

పది కాలాల పాటు పచ్చగా శోభిస్తూ మనుగడ సాగించే కుటుంబం ఓ కంఠ హారం లాంటిది. తల్లిదండ్రులనే బంగారు దారానికి మణిపూసల లాంటి పిల్లలను పేర్చి కూర్చి విలువలు పొదిగిన అద్భుత మానవ హారం. గుణంలో మణిపూసలుగా మెలగాల్సిన సభ్యులు ఎదిగిన కొద్దీ గుదిబండలైతే, అది ఉరితాడుగానో, ఊడిపోయే తాడుగానో పరిణమించే ప్రమాదం. క్షేమమైనా, క్షామమైనా ద్విపక్షీయం. ఏ ఒక్క పక్షం బాధ్యతలు విస్మరించి ప్రవర్తించినా ఊహించని కష్టాలు కమ్ముకొని మొత్తం కుటుంబ ఆరోగ్యానికి కుంటు నడకే శరణ్యం.

ఉపగ్రహాల సాంకేతికత సహాయంతో పర్యావరణంలో (ప్రకృతి వాతావరణంలో) రాబోయే మార్పులను ముందుగానే తెలుసుకునే వీలుందిప్పుడు. కానీ, కుటుంబ వాతావరణంలో జరగబోయే మార్పులను ముందస్తుగా పసికట్టే ఏ సాంకేతికత ఇంకా పుట్టలేదు. రేపు ఎలా ఉంటుందో ఊహకందని విషయం. హఠాత్తుగా ఏవైనా సమస్యలు కుటుంబాన్ని చుట్టుముడితే సంయమనం పాటిస్తూ సరైన పరిష్కారం కొరకు ప్రయత్నించడమే శరణ్యం.

-ఆచార్య కదారు వీరారెడ్డి
9392447007

చిరంజీవులు

దేశానికి ప్రాణమిచ్చి
దేహాన్ని లెక్కచేయని చరిత్ర మీది
మీ త్యాగాలను
ఏ తూనికరాళ్ళతో కొలవగలం ?

దేహమొక్కటే
ప్రాణమూ ఒక్కటే ఎవ్వరికైనా
బంధాలూ
అనుబంధాలతో సాగే
బతుకుబండే ఎవరిదైనా
తీగల్లా అల్లుకున్న బంధాలనొదిలి
ప్రాణాల్ని గాలిపటాల్లా పైకెగరేయడం
నీకంటూ గుర్తింపునిచ్చిన దేహాన్ని
మాతృభూమి మట్టిలోనే కలిపేయడం
మీకుతప్ప ఇంకెవరికి చెల్లురి

మీరెప్పుడూ చెరగని జ్ఞాపకమే
మీరెప్పటికీ స్ఫూర్తి ప్రదాతలే
మీరు తెచ్చిన స్వాతంత్ర్యపు వెలుగులో
దేశమిప్పుడు దారివెతుక్కుంటుంది
మీరిచ్చిన స్ఫూర్తితోనే
దేశమిప్పుడు నడకనేర్చుకుంటుంది
మీరు నిర్దేశించిన ఆశయాలే
దేశాన్నిప్పుడు
శిఖరాగ్రాన నిలబెడుతున్నాయి.

సగర్వంగా నిలబడే దేశ సౌధానికి
పునాది రాళ్లు మీరు
తరాలు మారినా,యుగాలు మారినా
మా గుండెల్లో
చిరకాలం కొలువుండే చిరంజీవులు మీరు

-ఎన్. నరేశ్ చారి
9701334516

కొందరుంటారు

మాటల పోపులనూ
మూగ చెవిలో వేస్తూ
అంధకారపు ఆటలక్రీడాలో
అక్షరాలను రాస్తూ
లేనిపోనీ అనుమానపు
అంటు మొక్కలను పెంచుతూ
నమ్మకం లేని జీవిత
అంతరాలను ఉసిగొల్పే
అజ్ఞానాంధకారులు
అక్కడక్కడా కొందరుంటారు!

బలం కోసం బలగం కోసం
తోడ్పాటు చేసే జనులకు
డబ్బులను ఎరగా వేసి
అధికార పీఠం కోసం
పేరు ప్రఖ్యాతుల కోసం
బహుముఖ పాత్రలతో
పాకులాడే నాయకులు
అక్కడక్కడా కొందరుంటారు!

అవినీతి వస్త్రాన్ని ధరించి
కుటిల బుద్ధులను కలిగి
అధికార దాహం కోసం
నూతన ముసుగులు ధరించి
వాగ్దానాల కోరికల
కొవ్వొత్తులను వెలిగిస్తూ
అధికార కూర్చీ కోసం
వేంపర్లాడే మానులు
అక్కడక్కడా కొందరుంటారు!

తాత్కాలికమైన అశాశ్వతమైన
నగ్న దేహపు తెరలు కొన్ని
హంగులు ఆర్భాటాల కోసం
నిస్వార్థమైన మనసు లోగిల్లలో
హరివిల్లుల సోపానాలు వెదజల్లే
అనాలోచిత అర్భకులు
అక్కడక్కడా కొందరుంటారు!

-డాక్టర్ పగిడిపల్లి సురేందర
8074846063

మహాత్ముడి ఆశయాలకై శ్రమించాలి

ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని మతల వారిని ఒకే తాటిపైకి తీసుకు వచ్చి భారత దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం తీసుకు రావడంలో ప్రధాన భూమిక పోషించాడు మహాత్మా గాంధీ. గాంధీజీ తన జీవిత కాలమంత జాతి ఐక్యతకు కృషి చేశాడు సర్వ మతాలు సమానంగా భావించి కుల, మత వైశ్యమ్యాలు లేకుండా సమ భావనతో నిరంతరము శాంతి అహింసకు పరితప్పించాడు భారత దేశం అన్ని మతాలకు పుట్టిన ఇల్లు దేశంలో విభిన్న మతాల, జాతుల వారు ఉన్నారు. అయినా ఎటువంటి విభేదాలు లేకుండా సామరస్యంగా జీవిస్తున్నారు అంటే దానికి గాంధీ విశేషమైన కృషి చేశాడు. ఎందుకంటే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరిని జాగృతి చేసి బ్రిటిష్ సామ్రాజ్యలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న డేభై ఐదు ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికి కూడా వివిధ మతాల వారు కలిసి ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నారు అంటే జాతిపిత మహాత్మ గాంధీ దిశా నిర్దేశానికి మనము ఇచ్చే గౌరవము ఇది ఇలాగే కొనసాగుతూ దేశ అభివృద్ధికి అడుగులు పడితే భవిష్యత్తులో అన్ని రంగాలుగా ముందు వరుసలో ఉంటుందని ఆశిస్తూ ప్రపంచ దేశాలు కూడా మన ఐక్యతను చూసి ప్రశంసిస్తున్నాయి అంటే మన దేశ ప్రజలలో మతాలు, భాషా, ప్రాంతాలు వేరైన మనమంత ఒక్కటే భారతీయులం, మన భావన ఒక్కటే జాతీయ సమైక్యత, మన లక్ష్యం ఒక్కటే దేశ అభివృద్ధి, ప్రపంచంలో ఎక్కడైనా ఇతర దేశాల వారు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారు అంటే అది ఒక ఇండియా మాత్రమే. దేశంలో అందరిని సమానంగా చూసే ప్రజాస్వామ్య దేశం మనది అందుకే భారత దేశంపై ప్రపంచ దేశాలకు మక్కువ. దేశంలో భిన్న సంస్కృతుల వారు ఉన్నారు. దేశంలో ఒకరి పండుగలను మరొకరు గౌరవిస్తూ శాంతి యుతంగా జీవిస్తున్నారు. గాంధీ కూడా ఆశించింది ఇదే కదా. మన దేశం విభిన్న మతల వారు తమ జీవనం కోసం పరుగులు తీస్తూ ఎవ్వరి పనిలో వారు నిమగ్నమైన సందర్భంలో కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థం కోసం మతాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు కుల, మత, ప్రాంతలుగా విభజించి విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. దేశం భిన్న సంస్కృతుల సమ్మేళనం. అది మరచినా పార్టీలు అధికారమే ధ్యేయంగా మత రాజకీయాలు చేస్తూ అలజడులు సృష్టిస్తున్నారు. ఇది కాదు ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత గాంధీ కలలు కన్న స్వరాజ్యం. దేశంలో ప్రజలంతా శాంతియుత వాతావరణంలో కలిసిమెలిసి సోదరభావంతో జీవనం సాగించాలని ఆశించారు. గాంధీ తన స్వాతంత్ర్య ఉద్యమంలో నిరంతరము శాంతి, అహింసల ద్వారానే బ్రిటిష్ ప్రభుత్వంపై వ్యతిరేక పోరాటం చేశాడు. భారత దేశం ఎందరో అమరుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్యం సిద్ధించి డేభై ఐదు ఏళ్లు అయినా దేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంది. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో కూడా కొన్ని గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేదు అంటే అతిశయోక్తి కాదు గాంధీ గ్రామాల్లో దేశానికి పట్టు కొమ్మలని సూచించాడు. అంటువంటి గ్రామాలే అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ఎందుకంటే పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా గ్రామాలలోనే నివసిస్తున్నారు కాబట్టి. గాంధీ యువతను దృష్టిలో పెట్టుకుని దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర ముఖ్యమైనదని భావించి హితోపదేశము చేశాడు నిరంతరము శ్రమిస్తూ నూతన ఉత్తేజంతో మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలి అని జీవితం ప్రజా సేవకు ఉపయోగపడాలని ఇలాంటి మరెన్నో యువతకు దిశ నిర్దేశం చేశాడు. గాంధీజీ సామాన్యమైన కుటుంబంలో జన్మించినప్పటికి విలువలతో పెరిగి దేశ భావాలు పెంపొందిచుకుని బ్రిటిష్ పాలన నుండి విముక్తికై పోరాడి స్వాతంత్ర్యము తీసుకు రావడం జరిగింది. గాంధీ చూపిన శాంతి, అహింస మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాని సాంధించుకోవడం జరిగింది. నేటికి వివిధ సంఘాల వారు శాంతియుత నిరసనల ద్వారానే తమ హక్కులను సాధించుకోవడం జరుగుతుంది. మహాత్మగాంధీ తన చివరి క్షణంలో కూడా సర్వ మతాలు సమానం అంటూ పరమపదించారు. మహాత్ముడి ఆశయాలకై పార్టీలకు అతీతంగా కృషి చేయాలి. గాంధీ శాంతియుత వాతావరణంలో అన్ని వర్గాల దేశ ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే తన ఆశయం నేరవేరుతుందని భావించాడు.

-మిద్దె సురేష్
9701209355

కంటి ముందల...

యెద్దును లేపి
ఏరును పూసి
ఏటి ఒడ్డున
బాడవ దున్ని
ఎదురుగ పూసిన
పొద్దును చూసి
ముద్దులాడి నావా
వెలుగు నీళ్లతో
తాన్నమాడినావా
....
మీదకి చూసావా
నీటి కోసం
కళ్ళజోడు ను
నింగికి తొడిగావా
కిందకి చూసావా
రెక్కల తాళ్ళతో
ఏతామేసి
ప

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 663వ రోజు 'ఆహారం' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'ఆహారం' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

-సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

ఆరోగ్య భారతం

అన్నం
మట్టి పొత్తిళ్ళలోంచి వసుంధర వరం
అమృతమై ఆరోగ్య సంజీవనీ యోగం.
సంపూర్ణ ఆరోగ్యానికి సమీకృతాహారం
జాతీయ ఆహార భద్రత పంపిణీపథకం
ఆకలికి అన్నమే ఔషధం
బుక్కెడు బువ్వకు నోచుకోని వారెందరో
ఆకలికి తాళలేక జీవిడిసిన అభాగ్యులెందరో
నాణ్యతా ప్రమాణాలు పాటించని
ఆహార వినియోగ ఉత్పత్తులెన్నో
ప్రభుతే అన్నపూర్ణమ్మై ఆదుకుని
ఆహార ఉత్పత్తుల పంపిణీ పథకాలను
కంచం దాకా ఇస్తే కావాల్సిందేముంది
ఒకే దేశం
ఒకే పథకం
ఒకే కార్డుతో
లోపాల్లేని నాణ్యతా పథకంతో
పౌష్టికాహారం విద్య వైద్యం అందిస్తే
అన్నార్తులకు అనాథలకు చోటేది
అభివృద్ధి పరుగులకు అడ్డేది.
దంచినమ్కు బుక్కే సత్తువున్నట్లు
తిండి కలిగితే కండకలదోయి అన్నట్లూ
ఆరోగ్య భారతావనికి యువతే
పరిపుష్టమైన వనరు నెనరులు.
అక్షరాస్యతతో అవగాహన పెంచి
మానవ వికాసానికి కృషి చేస్తూ
ప్రకృతి వనరులను భావి తరాలకు
కాపాడుకుంటే
గ్రామ స్థాయిలో మనమే ముందంజ
ప్రపంచ పటంలో గరీబీ హటావో
పిలుపు సంతకం మనదే.

- ఏడెల్లి రాములు

అరిగిపోని ఆకలికి నేస్తం

వడ్డించిన విస్తరిలో రుచులెన్నో
కానీ
కాకెంగిలితో కడుపు నింపుకునే చోట
బతుకులన్నీ అలాంటివి కావు కదా.
కాలే కడుపులను చేతబట్టుకుని
కూటి కోసం కోటి విద్యలు నేర్చినా
మెతుకుల కొరకు పడేది ఆరాటమే
అయినా
అరిగిపోని ఆకలితో
పురుడు పోసుకున్న జీవికి
ఆ మహమ్మారిని తరమడమే
జీవితధ్యేయం..
నాటి నుండి నేటికీ మరవని
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్
తిండి కలిగితేనే కండ కలదోయ్
కండ కలవాడే మనిషోయ్ అన్న
గురజాడ మాటలు ఇంకా పదిలమే.
ప్రగతి పథంలో పరుగులు పెడుతూ
అన్నపూర్ణ దేశంగా నిలవాలని
ఎదురైన ఎత్తుపల్లాలెన్నో అధిగమిస్తూ
పేదరిక నిర్మూలనే లక్ష్యంగా
చేపట్టే పథకాలెన్నెన్నో భారతావనిలో.
అయితే..
ముంచుకు వచ్చే ముప్పును
దాటించడానికి
అనుభవించలేని బాధ
ఎదనిండుగున్నా
అనుక్షణం వెంటాడే ఆకలిని
తరిమికొట్టడానికి
పనికి ఆహారం తోడుగా నిలిచినా
అక్కున చేర్చుకున్నదో ఆరోగ్యలక్ష్మి..
సగర్వంగా విజయబావుటా ఎగరేస్తూ
ఆహార భద్రతతో
అంత్యోదయాన్ని కల్పిస్తుండగా
వన్ నేషన్ వన్ రేషన్
ఆయుష్మాన్ ఆరోగ్య శ్రీలు
వెంట నడిచి రాగా
గరీబ్ కళ్యాణ్ యోజనతో
రెట్టింపైంది రేషన్ దేశమంతటా..
అమ్మఒడి ఆసరాతో
కడుపు నిండిన
చిన్నా పెద్దా సగటుజీవుల
సంబరమంతా
అంబరమెక్కిన తీరుతో
అమోఘం కాగా..
దిద్దే అక్షరాలకు భరోసానిచ్చిన
బడి బువ్వ సాధించిన ఘనత
ఘనమే..అయినా..
ఉన్నోడి తిండి పెంట పాలు
లేనోడి కడుపు మంటపాలు
అందుకే..
కడుపు చించుకుంటే
కాళ్ళ మీదకే..
సాధించిన ప్రగతి ఒకపక్కనైతే
సమస్యల త్రాసు మాత్రం
సరిసమానమంటోంది..
రుచి తెలియని ఆకలికేకలగోల
ఆహారభద్రతకు వినపడదేమో
ఇది జయించిన నాడే
లోకానికి తీరుతుంది ఆకలి..

- శ్రీలతరమేశ్ గోస్కుల

జీరో హంగర్!

పచ్చ పచ్చని చేలలో
విరగ పండే పంటలు
కూరలూ చిరుధాన్యాలూ!
భారతాంబ పెదాలపై
పసిడి నవ్వుల పువ్వులు!.
తిండికలవాడే శక్తి యుక్తితో
వేస్తాడు ముందడుగు!
అన్నపూర్ణ తెలుగు గడ్డ
పాడిపంటల పెరుగు గడ్డ!!.
వేదకాలంతో మొదలు
ఆధునికంలో రైతే రాజు!
అన్నదాతకు లేదు కరువు!
వెన్నెముక రైతన్న
దధీచికి సరితూగు!.
ఆకలిగొన్నవాడికి పట్టెడన్నం!
చూడు అతని నవ్వు మోహం
అన్న స్వామి వివేకానంద!
ఏళ్ళు పూళ్లు గడిచినా
పొట్ట నిండ తిండి
కంటినిండా నిద్ర
ఉన్నవాడే పో భాగ్యవంతుడు!.
కిసాన్ పంటచేలు
జైజవాన్ కి జోష్!
జవాన్ భుజబలంతో
కిసాన్ ఆదమరిచి నిదురించు!.
మలమల లాడే పొట్టలు
గిలగిలలాడితే
మానవతకే సిగ్గుచేటు!
జరభద్రం బిడ్డా!
ఉన్న రాష్ట్రాల నించి తెప్పించు!
అన్నమో రామచంద్ర అంటూ
అలమటించే వారి కందించు
మిగులు రాష్ట్రాల నుండి సేకరణ
కొరత ప్రాంతాల్లో పంపిణీ!
జన్యు పర మార్పులతో
జెనెటిక్ మాడిఫికేషన్
టెక్నాలజీతో పెరుగు
విత్తులోని సత్తువ!
రసాయనాలను తగ్గించు!
గోమూత్రం ఆవు పేండ
వేపాకు కషాయంతో
చీడపీడ వదిలించు!.
ఎలుక క్రిమికీటకాలకి దూరం!
నిల్వచేయటంలో
శ్రద్ధ జాగ్రత్త
తక్కువ నీరు
భూమి లో ఎక్కువ ఉత్పత్తి!
అంత్యోదయ అన్న యోజన
మధ్యాహ్న భోజన పథకం
బఫర్ నిల్వలు
రేషనింగ్ వ్యవస్థ!.
పనికి ఆహారపథకం
ధరల అదుపు!
జీరో హంగర్‌తో
రేషనింగ్ వ్యవస్థతో
తృణధాన్యాలు !
మధ్యాహ్న భోజన పథకంతో
బడిలో పిల్లల కిలకిలరావాలు!
మహారాష్ట్ర బీడ్ జిల్లా భగీరథుడు
మారుతి బాజ్గాదే
ఎకరంలో పదికోట్ల లీటర్ల
బావి తవ్వకంతో ఆదర్శవంతుడు!
నేలతల్లి ఉదరంలో
బలమైన విత్తులు నాటాలి!
చిన్నారి మొలకలు కిలకిలా నవ్వాలి!
ఆనవ్వుల పూలతో
గ్రీన్ ఇండియా ఎవర్ గ్రీన్ కావాలి!
మేరా భారత్ మహాన్ అన్పించాలి!.

-రాజ్యశ్రీ

నీవు లేక జీవనమే లేదు

సృష్టిలోని ప్రతిజీవికి నీ అవసరమే
నీవు లేకపోతే జీవనం పతనమే
ఆకుకూరల రూపంలో
ఆరోగ్యాన్నందించి
కూరగాయల రూపంలో
కాయానికి పుష్టినిస్తావు
ఫలాల రూపంలో
పౌష్టికాహారాన్నందించి
మాంసాహార రూపంలో
మదిని ఉల్లాసపరుస్తావు
శుచిగా రుచిగా నిన్నాస్వాదిస్తే
ఆయురారోగ్యాలతో ఆశీర్వదిస్తావు
ఇంటి భోజనాన్ని స్వీకరిస్తే
ఇంపుగా తయారు చేస్తావు
సహజ ఎరువులతో
పండించిన వాటితో
బుద్ధి కుశలతను
అమోఘంగా పెంచేస్తావు
హైబ్రిడ్ పంటలతో
హైరానా చేసేస్తావు.
వేడి వేడి పకోడీలంటూ
నూనె వస్తువులు తింటే
వేగిరమే అనారోగ్యకడలిలో
నిండా ముంచేస్తావు
ఫాస్ట్ ఫుడ్ లంటూ పరుగులెత్తితే
పసిప్రాయంలోనే
మా ఉసురు తీస్తావు.

-పత్తెం విజయ రాఖి

ఆకలిగొన్నవారికి అందిద్దాం

సృష్టికి మూలం ఆహారం
మనిషి మనుగడకు ఆధారం
ఆయుష్షు వృద్ధికి ఆహారం
ఆరోగ్యాభివృద్ధికి ఆహారం
ఎన్ని విద్యలున్నా కూటి కొరకే
కూటికొరకే కోటి విద్యలు
శ్రమైక జీవనానికి మూలమిదే
కర్షకుడి స్వేదమే ఆహారం
క్షుద్బాధను తీర్చేది
పర బ్రహ్మ స్వరూపమిదే
మనలను నడిపించేది.
అన్నార్థులూ అనాథలుండని
ఆ నవయుగ మదెంత దూరమో
అంటూ దాశరథి వేదన
కనుల ముందు కనిపించని రోదనే
పంచ భక్ష్య పరమాన్నాలు కొందరికీ
పచ్చడి మెతుకుల ఆకలి బతుకులు
మరి కొందరికీ
ఆకలి, ఆక్రందనలు
భూమాత ఎదపై నర్తించే రోదనలు
కడుపు కూటికై ఎన్నో కాట్లాటలు
ఆహారం నచ్చలేదని
నేలకు విసిరేవారు కొందరైతే
అసలు ఆహారం కోసమే
ఆరాట పడేవారు కొందరు
ఆకలి కేకల రాజ్యంలో
ఆహారం కోసం
అలుపెరుగని పోరాటం
ఆహారం వృధా చేయవద్దు
అవసరమైన వారికి అందిద్దాం.



- పురం మంగ

జీవాధారం

నాలుగు వేళ్ళు
నోట్లోకి వెళ్లని
జీవులందరో..
ఐక్య రాజ్య సమితి పుణ్యం
ఆహార హక్కు
ఫలితంగా
ఆహారం అందించే
ప్రభుత్వ పథకాలు
పిల్లలకు మధ్యాహ్నఆహారం
పసివారికి అంగన్వాడీలు
అధిక దిగుబడికి ప్రోత్సాహం
ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా
ఆహారం
అన్నార్థులకి పంపిణీ.

-మోటూరి శాంతకుమారి

ప్రతి జీవికి ఆహారం అవసరం
పుట్టుక నుండి మరణం వరకు
జీవ ప్రక్రియకు ఆహారమే ఆధారం
ఆకలిని జయించిన జీవులు
అరుదు అవనిలో
జానెడు పొట్టకు ఆహారం కోసం
జీవి ఎన్నెన్నో ఆరాట పోరాటాలు
ఆకలి అంధకారమైతే
ఆహారం పండువెన్నెల
కడుపు నిండిన వారికి కలతలుండవు
ఆకలి నేరానికి ఒక దారి
అందుకే ఆహారం అందరికీ అవసరం...
పౌష్టికాహారం ఆరోగ్య హేతువు
మనోలాల ఘాటు ఆహారం
అనారోగ్యం
మితాహారం జీవ నైవేద్యం
మన ఆహారంతో ఆధారం మనస్తత్వం
ఘాటు మసాలాల కోపగ్రస్తులు
మితాహార శాంతమూర్తులు
మనకు కనిపిస్తారు
అందుకే ఆహార నియమాల పాటింపు
సాత్విక ఆహారంతిన్న గాంధీ
ఓర్పు శాంతిసహనాలతో
మహాత్ములయ్యారు
పిల్లలకు
సాత్విక ఆహారం అలవాటు చేస్తే
భవిష్యత్తులో ఆరోగ్యవంతులు
పిజ్జాలు బర్గర్లతో పెంపకం
అనారోగ్యానికి ఆహుతి
ఆహారమే జీవన విధానం
ఆహారమే జీవ సంపద.

- సత్యవీణ మొండ్రేటి

దేహానికి ఇంధనం

అహరహం కష్టపడేది
ఆహారం కోసం
తరతమ భేదం లేదు
ఆహారానికి
అవసరం ఆహారం
మనుగడకోసం
ప్రాణం నిలవటానికి
పరిశుభ్రమైన
ఆహారమే ఆరోగ్యం
పరబ్రహ్మ స్వరూపం ఆహారం
ఆహారం గురించే
ఉపాధి పనులు
పొట్టకూటికి కోటి విద్యలు
పట్టెడు అన్నానికి
కోటి కష్టాలు
ఆహారానికి పలు కార్యాలు
మితాహారమే
దేహానికి మహోపకారం
నేటి ఆహారం
కల్తీమయం సర్వం
ఇంటి ఆహారం
దేహానికి మమకారం
మసాలాలు
తీపి పులుపు కారం
ఆహారం
దేహానికి రోగకారకం
సేంద్రీయ ఆహారం
దేహానికి ఆరోగ్యకరం
తృణ ధాన్యాల ఆహారం
దేహానికి దీర్ఘకాల
ఆయుః గుణ ప్రమాణం
ఆరోగ్యమే మహాభాగ్యం
అందుకు అవసరం
గుణవంతమైన ఆహారం
పండ్లతో ఆహారం
శరీరానికి ఆమోదకరం
విదేశీ పండ్లు
నవ్యతరహా పండ్లు
దేహానికి దోహదం
పలు ఖనిజాలు.
దేహానికి మితాహారం
అభిలషణీయం
దేహానికి జీవనాధారం
సమతుల్య ఆహారం
దేహానికి ఇంధనం
రుచికరమైన పోషకాహారం.

-ఆర్. ప్రవీణ్

కూటి కోసం కోటి విద్యలు

కూటి కోసం కోటి విద్యలు
జానెడు పొట్ట నింపడం కోసం
మనం పడే కష్టాలు
ఆకలితో ఉన్న మనసుకు
రావు మంచి ఆలోచనలు
ఆకలి చేయిస్తుంది
మనిషితో నేరాలు ఘోరాలు.
ప్రాణికి నిత్యం అవసరం ఆహారం
అదే ప్రాణి మనుగడకు జీవాధారం
ప్రతి జీవి ఆరోగ్యకరమైన జీవనానికి
కావాలి పౌష్టికాహారం
సమతుల ఆహారంతోనే
సంపూర్ణ ఆరోగ్యం
ఆకలిగొన్న మనసు
రేకెత్తించు ప్రకోపం
మంచి ఆలోచనలు
మనిషి ఆరోగ్యానికి చిహ్నాలు
ఆహారంలోనూ ఉన్నాయి రకాలు
సాత్విక తమో రజోగుణ కారకాలు
సాత్వికాహారమే ఉత్తమోత్తమం.
పిల్లల ఎదుగుదలకు దోహదం
సంపూర్ణ సమతుల పౌష్టికాహారం
అదే వారి
బంగారు భవిష్యత్ కు శ్రీకారం
తల్లిగర్భం దాల్చినప్పటి నుండి
అందించాలి సమతుల పౌష్టికాహారం
ఆరోగ్యకరమైన పిండం ఎదుగుదల
భావితరాలకు ఎంతో ముఖ్యం.
ఆకలితో ఎవరూ అలమటినీచ కుండా
అమలు చేస్తోంది
ప్రభుత్వం వివిధ పథకాలు.
పేదగర్భిణీ స్త్రీల కోసం
మాతా శిశు సంక్షేమ పౌష్టికాహార
పథకం.
అంగనవాడీలలో చిన్నారులకు
అందజేస్తోంది పౌష్టికాహారం
బడిలో విద్యార్థులకు
మధ్యాహ్న భోజన పథకం
పని దొరకక
ఆకలితో అలమటించే
కష్టజీవుల కోసం
పనికి ఆహార పథకం
రేషన్ కార్డులు
అంత్యోదయ కార్డుల ద్వారా
పేద కుటుంబాలకు
పంట సరుకుల పంపిణీ
ఆకలితో అలమటించే అన్నార్తుల కోసం
అయిదు రూపాయకే భోజనం పెట్టే
అన్నపూర్ణ క్యాంటీన్లు
ఆహారంతోనే
శారీరక మానసిక ఆరోగ్యం.
ఆహారంలో
ముఖ్య పాత్ర పోషిస్తుంది అన్నం.
అన్నం పరబ్రహ్మ స్వరూపం
అందుకే మన శరరానికి
ముఖ్య ఇంధనధాతువు
పాలు, పండ్లు
చిరుధాన్యాలు, ఆకు కూరలు
కాయగూరలను చేరిస్తేనే
లభిస్తుంది మనకు సమతుల
పౌష్టికాహారం
అపుడే లభిస్తుంది
సంపూర్ణ ఆరోగ్యం.
దేశంలోనే తెలుగు రాష్ట్రాలు
అన్నపూర్ణా క్షేత్రాలు
రైతులు పండిస్తారు
వివిధ రకాల ఆహార ధాన్యాలు
అవి భద్రపరచడానికి
ప్రభుత్వ ఆహార గిడ్డంగులు
రైతు ఎప్పుడూ కష్టజీవి
ఎండనక వాననక కష్టపడతాడు.
రైతులకు ఉచిత కరెంట్ పథకాలు
అమలు పరుస్తోంది తెలంగాణ
రైతుకు ఫలసాయం
రైతు బంధు పథకం
మితాహారం ఆరోగ్యకరం
అతి సర్వత్ర వర్జతే
శారీరక కష్టానికి తగినట్టుగానే
తీసుకోవాలి ఆహారం
లేదంటే శరీరం అనారోగ్యం పాలు
ఆహార క్రమశిక్షణ పాటించాలి
ఆహార వృథాను అరికట్టాలి
ఆరోగ్యంతోనే ఏదైనా సాధ్యమని
అందరికీ తెలియజేయాలి

-శ్రీమతి శ్రీ చంద్రావతి రుద్రరాజు

శక్తి ప్రదాత

ఆహారం శక్తిప్రదాయిని
శరీరానికి కావలసిన పుష్టికోసం
పౌష్టికాహారం అవసరమే కదా!
కాలే కడుపుకు
గంజే పరమాన్నం
కూటి కోసమే కోటి విద్యలు
ఆకలి రుచి ఎరుగదు
ఆకలి మంటలను ఆర్పేందుకు
ఆహారమే పరమౌషధం
అన్ని దానాల కన్న
అన్న దానం మిన్న
పొట్ట నింపుకోవడానికి
పుట్టెడు కష్టాలు
నాభికాడ చల్లబడితే
నవాబుకైనా
జవాబు చెప్పొచ్చు
శుచి శుభ్రతతో ఉండే
వేడి ఆహారం భుజించాలి
ఆరోగ్యం కాపాడుకోవాలి
పాడైపోయిన ఆహారం
ఆరోగ్యానికి హానికరం
ఆహార కల్తీని నివారించాలి
ప్రజారోగ్యం కాపాడుకోవాలి
ఆహారోత్పత్తులలో
సేంద్రియ ఎరువుల వాడకానికి
ప్రోత్సాహకాలు అందిద్దాం
సేంద్రియ ఎరువులతోనే
పంటలు పుష్కలంగా పండిద్దాం
అధిక ఆహారం అజీర్ణం వద్దు
అవసరం మేరకే ఆహారం
ఆహార వృధాను నివారించాలి
ఎక్కువగా తిని కడుపు మందొద్దు
ఆహారం లేక కడుపుమంటొద్దు
ఆకు కూరలను చులకన చేయొద్దు
ఆర్భాటాలకు తావివ్వకుండా
పోషకాల ఆహారం తీసుకోవాలి
ఆరోగ్యం కాపాడుకోవాలి
ఆహారం వృధాను అరికట్టాలి
ఆహార కొరత నివారించాలి
ఇంట్లోని ఆహారమే
ఒంటికి మంచిది
మూతలు లేని ఆహారం
జోలికి పోవద్దు
రుచి పేరన శుచికి
తిలోదకాలు యివ్వొద్దు
అన్న దాతలైన రైతులకు
అండగా ఉండాలి
ఆహార కొరతను నివారించాలి
అందరూ హాయిగా బతకాలి.

-గుండం మోహన్ రెడ్డి

మానవ కారణ విపత్తులతో అపార నష్టాలు

(13 అక్టోబర్ "అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం" సందర్భంగా)

ప్రకృతి వైపరీత్యాలు జరుగుతూనే ఉంటాయి. కనీసం శతాబ్దానికి ఒకసారి కరోనా లాంటి మహమ్మారులు చుట్టు ముడుతూనే ఉండవచ్చని వింటున్నాం. ప్రకృతి వైపరీత్యాలను ముందు ఊహించడం చాలా సందర్భాలలో వీలు కాదు. మానవ తప్పిదాలతో ప్రాణ ఆస్తిన ష్టాలు తరుచుగా చూస్తున్నాం. గతంలే విశాఖపట్నం సమీప వెంకటాపురం గ్రామంలో యల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుండి విడుదలైన స్టైరిన్ వాయు లీకేజీ కారణంగా 11 మంది మరణించగా, 1000కి పైగా ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలైనారు. ఈ మానవ నిర్లక్ష్యానికి 3 కిమీ పరిధిలోన ఐదు గ్రామాలు ప్రభావితం కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారంతో పాటు పునరావాసానికి 30 కోట్లు కేటాయిం చాల్సి వచ్చింది. ఇలాంటి సహజ/మానవ కారణ విపత్తులు జరిగినపుడు ఆస్థి ప్రాణనష్టాలను తగ్గించే ప్రయత్నాలు చేయడం, ఉపశమన చర్యలు తెలుసుకోవడం, క్షతగాత్రులను రక్షించి వైద్య సదుపాయాలు కల్పించడం, విపత్తు ప్రమాద నిర్వహణలో సుశిక్షితులు సత్వరమే స్పందించడం మాత్రమే మన అదీనంలో ఉంటుంది.

అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం-2022 నినాదం:

2011లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన 302 విపత్తుల్లో 80,000 మరణాలు, 206 మిలియన్ల ప్రజలు ప్రభావితం అయినారు. ఈ విపత్తులు మిగిల్చిన నష్టం 2 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. సహజ (నాచురల్), మానవ కారణ (మ్యాన్ మేడ్) విపత్తులు జరిగినపుడు వెంటనే స్పందిస్తూ తీసుకోవలసిన చర్యలను, నష్ట నివారణ పద్ధతులు, విపత్తు నిర్వహణ గూర్చి కనీస పరిజ్ఞానాన్ని అందించానే లక్ష్యంతో ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ప్రపంచ దేశాల్లో 13 అక్టోబర్‌న "అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం" పాటించడం జరుగుతోంది. 1989 ఐరాస పిలుపు మేరకు విపత్తుల తీవ్రతను తగ్గించడం (మిటిగేషన్), నివారణ (ప్రివెన్షన్), స్పందన (రెస్పాన్స్), ధైర్యాన్ని నూరి పోయడం (రిఅష్యురెన్స్), తిరిగి యథాస్థితికి తీసుకురావడం (రికవరీ), ఎదుర్కొనే సంసిద్ధత (ప్రిపరేషన్) లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తు ప్రమాద నియంత్రణ మార్గాలను శోధించే వేదికగా అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినాన్ని తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం-2022 నినాదంగా "2030 నాటికి విపత్తుల పట్ల ముందస్తు హెచ్చరికలు, నష్ట వివరాలు, అంచనాల సాధన"ను తీసుకొన్నారు.

విపత్తులు విధ్వంసకరం:

ప్రకృతి వైపరీత్యాలలో భూకంపాలు, వరదలు, తుఫానులు, సునామీలు, సూక్ష్మ మహమ్మారి కల్లోలాలు, జునోటిక్ వ్యాధులు, వడగాలులు, మంచు తుఫానులు, ఇసుక తుఫానులు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, అసాధారణ సముద్ర అలలు, నేల కోతలు, కరువులు, మంటలు, రేడియోధార్మిక వాయువుల వ్యాప్తి, హిమపాతాలు, కొండచరియలు విరిగి పడడం లాంటివి వస్తాయి. మానవ కారణ విపత్తుల్లో భోపాల్ వాయు దుర్ఘటన లాంటివి, సముద్రజలాల్లో పెట్రోలియం లీకేజ్, చెర్నోబిల్ అణు విస్ఫోటనం, భూతాపంతో మంచుకొండలు కరగటం లాంటివి వస్తాయి. వైపరీత్యాల తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు ప్రాణ నష్టం వేలల్లో, గాయపడిన వారు లక్షల్లో, ఆస్థి నష్టం కోట్లల్లో ఉంటుంది. విపత్తు నిర్వహణలో ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధానమైంది. క్షతగాత్రులకు సత్వర వైద్య సదుపాయాల కల్పన, నిరాశ్రయులకు తాత్కాలిక శిబిరాల ఏర్పాటు, జంతువుల పరిరక్షణ, ఆస్థులను కాపాడుతూ నష్టాన్ని తగ్గించడం, అత్యవసర సరుకుల రవాణ వ్యవస్థలను నెలకొల్పడం లాంటి చర్యలను తీసుకోవాలి. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో విపత్తులను ముందుగానే పసిగట్టగలిగితే నష్టాలను తగ్గించే అవకాశం చాలా ఉంటుంది. విపత్తు ప్రమాద నిర్వహణలో ఉద్యోగులకు, పట్టభద్రులకు కనీస శిక్షణ ఇవ్వడం తప్పకుండా చేయాలి. దీని కోసం దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ శిక్షణ సంస్థలను నెలకొల్పాలి. విపత్తు ప్రమాద నిర్వహణలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక యంత్రాంగాలు, రాజకీయ పట్టుదల, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం, శాస్త్రసాంకేతిక సంస్థలు ఎల్లవేళల సిద్ధంగా ఉండాలి. విశ్వ మహమ్మారులైన సూక్ష్మజీవుల విజృంభన, వాతావరణ ప్రతికూలతలు, ప్రకృతి వైపరీత్యాలు, మానవ కారణ ప్రమాదాలు జరిగినపుడు సత్వర పౌర స్పందనతో అపార ప్రాణ ఆస్థి నష్టాన్ని తగ్గించవచ్చు. అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, సునామీల, భూకంపాలు లాంటి విపత్తులు జరిగినపుడు మానవ, జంతు ప్రాణనష్టం, ఆస్థి ధ్వంసం, ప్రకృతి వినాశనం పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే జరిగిపోతుంది.

జాతీయ విపత్తు నియంత్రణ ప్రణాళిక:

విపత్తు ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యల్లో విపత్తును తగ్గించే అవగాహన, ముందస్తు హెచ్చరికలు, విపత్తును ఎదుర్కొనే తయారీ ప్రణాళికలు, రికవరీ మరియు జీవనోపాధికి చేయూత లాంటి చర్యలతో విపత్తు ప్రమాదాలను తగ్గించవచ్చు. ఇండియాకు ఒక ప్రత్యేకమైన 'జాతీయ విపత్తు నియంత్రణ ప్రణాళిక' ఉండాలని, దానిని 2016లో రూపొందించిన ఘనత ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికే దక్కింది. దీనిలో భాగంగా ప్రత్యేకమైన 'జాతీయ విపత్తు స్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)' సహాయం తీసుకోవడం జరిగుతోంది. విపత్తు ప్రమాద అవగాహన, విపత్తు ప్రమాద నిర్వహణ, పర్యవేక్షణ యంత్రాంగం, విపత్తు నష్టాన్ని తగ్గించడానికి పెట్టుబడులు, విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటూ ముందస్తు హెచ్చరికలు చేయడం అనే నాలుగు సూత్రాల మీద భారత విపత్తు నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు జరగకూడదని, జరిగినా ముందస్తు హెచ్చరికలతో తక్షణమే జరిగబోయే అపార నష్టాన్ని తగ్గించగల విపత్తు నిర్వహణ యంత్రాంగంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావడానికి సంసిద్ధంగా ఉందాం. సహజ విపత్తుల పట్ల జాగ్రత్త ఉంటూనే మానవ తప్పిదాలతో జరుగనున్న విపత్తులను గమనించి తప్పిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'కనపర్తి జీవితం.. స్ఫూర్తిదాయకం

మహిళా ఉద్యమశీలి, సాహితీ వేత్త, కనపర్తి వరలక్ష్మి జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ బేవరే జేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుండ వరపు దేవీప్రసాద్ పేర్కొన్నారు. త్యాగరాయ గానసభలో వరలక్ష్మి జయంతిని మంగళవారం నిర్వహిం చారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధ నమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో దేవీప్రసాద్ మాట్లాడుతూ గాం ధీజీ ఇచ్చిన స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో వరలక్ష్మి తన వంతు పాత్రను పోషించార న్నారు. సీనియర్ జర్నలిస్ట్ శంకరనా రాయణ మాట్లాడుతూ వరలక్ష్మి మహిళాభ్యు దయానికి ఎనలేని సేవలు అందించా రన్నారు. శారద కలం పేరుతో ఆమె రాసిన లేఖలు సమాజ శ్రేయస్సుకు దోహదపడ్డాయన్నారు. గాయని తోట శ్రీలక్ష్మీ, గానసభ పాలకవర్గ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శనివారం హైదరాబాద్ డా॥రమణాచారిగారి క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో సుప్రసిద్ధ రంగస్థల నటుడు దుగ్గిరాల సోమేశ్వరరావు తన 91వ జన్మదినం సందర్భంగా పొత్తూరి సుబ్బారావుకి సాహిత్యంలో దుగ్గిరాల రంగస్థల ఆత్మీయ పురస్కారం (రూ॥5116/- నగదు) అందిస్తున్న డా॥కె.వి.రమణాచారి. చిత్రంలో కోట్ల హనుమంతరావు, ముట్నూరి కామేశ్వరరావు, డా॥డి.విజయభాస్కర్, డా॥డి.జి.శాస్త్రి.

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న
'బుధవారం బాద్షా'
పోటీ ఫలితాలు
అడ్మిన్: రమాదేవి కులకర్ణి
(ప్రథమ)
నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ వలిపే
ఈ సమూహంలో చేరదలచినవారు 8985613123కి మెసేజ్ చేయవచ్చు.

జగన్మాత

సృష్టి స్థితి లయ కారిణి
భక్తులకు అభయ కారిణి
శత్రువులకు సంహార కారిణి
లోకానికి వాత్సల్య కారిణి.
అమ్మ కన్నెర్ర చేస్తే వినాశనమే
రాక్షసుల గుండెల్లో భయమే
శక్తి మహిమ తేలిన నిజమే
ఇదంతా జగన్మాత ఘనమేప
అమ్మ మనసు కరుణ రసం
దుర్మార్గులకు మాత్రం రౌద్రం
దుష్టుల దునుమాడిన వైనం
జగాన్ని రక్షించిన అద్భుతం
నవరాత్రి నవదుర్గా వేడుకతో
భక్తులచేసే అలంకారాలతో
పంచ భక్ష్య నివేదనలతో
ఆశీర్వాదపు కరములతో
కాంతులు చిమ్మే జగన్మాతకు
నీరాజనం,

-ఎం. అరుణ కుమారి
హైదరాబాద్

కరుణించు కాళీ

శారదాంబా మాకు చదువులీయమ్మా
తారాపథంలో మమ్ముంచవమ్మా
భద్రకాళీ నిను భక్తితో కొలిచెదమమ్మా
రుద్ర రూపంబు మాని శాంతించవమ్మా.
భజనలు చేసి నిను కొలిచెదమమ్మా
నిజరూప దర్శనమిచ్చి తరింపజేయవమ్మా
సంతాన లక్ష్మీవై
సదా మమ్ము సంతసింపజేయుమ్మా
పత్ర పుష్పాలతో అలంకరించి ఆనందించదమమ్మా.
బ్రతుకు పోరా